# నిజం చెప్తుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 22-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:250 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## రియాజ్ ఎన్‌కౌంటర్...

కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో ప్రధాన నిందితుడైన రియాజ్ పోలీసుల ఎన్‌కౌంటర్ లో మృతి చెందిన ఘటన వివాదాస్పదంగా మారింది. పోలీసులు ఇది ఆత్మరక్షణ కోసం జరిగిన కాల్పులని చెబుతుండగా, ఇది బూటకపు ఎన్‌కౌంటర్ అని ఆరోపిస్తూ తెలంగాణ మానవ హక్కుల వేదిక తీవ్రంగా స్పందించింది.






## బస్తీ దవాఖానలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

- బస్తీ దవాఖానాలలో పేరుకుపోయిన సమస్యలు
- వైద్యులకు నాలుగు నెలలుగా జీతాలివ్వడంలేదు
- ప్రభుత్వంపై మండిపడ్డ కేటీఆర్, హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్21,(నిజం చెప్పుతాం)
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన బస్తీ దవాఖానాలు ప్రస్తుతం సమస్యలతో సతమతం అవుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బస్తీ దవాఖానాలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. నిరుపేదలకు వైద్య సేవలను అందించే సదుద్దేశంతో తమ ప్రభుత్వం ఈ బస్తీ దవాఖానాలపై కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు ఈ రోజు ఖైరతాబాద్ లోని బస్తీ దవాఖానాను మాజీ మంత్రి కేటీఆర్ సందర్శించారు. అక్కడి వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాలుగు నెలలుగా తమకు జీతాలు రావడంలేదని అక్కడి మహిళా వైద్యురాలు కేటీఆర్ కు తెలిపారు.ఓల్డ్ లింగంపల్లి బస్తీ దవాఖానాలోనూ ఇదే సమస్య నెలకొందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. ఇక్కడి వైద్యులకు కూడా నాలుగు నెలలుగా జీతాలు అందడంలేదని చెప్పారు.

## అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం



- పోలీసు అమరవీరుల దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- విధి నిర్వహణలో పోలీసుల త్యాగాలు మరువలేనివని కొనియాడిన సీఎం
- సైబర్, డ్రగ్స్ నేరాల నియంత్రణలో తెలంగాణ పోలీసులది అగ్రస్థానమని కితాబు
- తమ హయాంలో 16 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్21,(నిజం చెప్పుతాం)
మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసి, తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవలి కాలంలో పలువురు మావోయిస్టులు లొంగిపోతున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నేడు నిర్వహించిన 'పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం'లో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, ముందుగా పోలీసు అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించి, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజానికి పోలీసులు ఒక నమ్మకాన్ని, భరోసాను ఇస్తారని కొనియాడారు. ప్రజల శాంతిభద్రతల కోసం పోలీసులు తమ ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని పేర్కొన్నారు.తమ ప్రభుత్వం పోలీసుల సంక్షేమానికి కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చాక 16 వేల కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలను భర్తీ చేశామని గుర్తుచేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు విద్య, ఆర్థిక విషయాల్లో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దేశంలోనే అత్యధిక పరిహారం అందిస్తున్నామని ఆయన తెలిపారు.మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్, డ్రగ్స్ వంటి కొత్త తరహా నేరాలు పుట్టుకొస్తున్నాయని, వాటిని ఎదుర్కోవడంలో తెలంగాణ పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారని సీఎం ప్రశంసించారు. డ్రగ్స్‌పై పోరాటానికి 'ఈగల్ టీమ్'ను, సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని వివరించారు.



## హెచ్-1బీ ఫీజుపై అమెరికా కీలక ప్రకటన

- లక్ష డాలర్ల హెచ్-1బీ ఫీజుపై స్పష్టతనిచ్చిన అమెరికా
- ప్రస్తుతం వీసా ఉన్నవారికి ఈ నిబంధన వర్తించదు
- దేశంలోనే స్టేటస్ మార్చుకునే వారికి పూర్తి మినహాయింపు
- కొత్తగా అమెరికా బయట నుంచి దరఖాస్తు చేసేవారికే ఈ ఫీజు

అక్టోబర్21,(నిజం చెప్పుతాం)
హెచ్-1బీ వీసాలపై అమెరికా వెళ్లే విదేశీ వృత్తి నిపుణులకు భారీ ఊరట లభించింది. వివాదాస్పదంగా మారిన లక్ష డాలర్ల (సుమారు రూ. 83 లక్షలు) అప్లికేషన్ ఫీజుపై యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ కీలకమైన మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ భారీ రుసుము నుంచి పలు వర్గాలకు మినహాయింపు ఇస్తున్నట్లు స్పష్టం చేసింది.



## నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం

- 36 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం
- ఏపీకి భారీ వర్ష సూచన
- పిడుగులు, బలమైన ఈదురుగాలుల హెచ్చరిక

అమరావతి,అక్టోబర్21,(నిజం చెప్పుతాం)
నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) ప్రకటించింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఇది కేంద్రీకృతమైందని, దీని కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## పెట్టుబడులకు రక్షణ ఉందన్న నమ్మకంతోనే గూగుల్ వచ్చింది

శాంతిభద్రతలు ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ

అమరావతి,అక్టోబర్21,(నిజం చెప్పుతాం)



రాష్ట్రంలో శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉన్నాయన్న నమ్మకంతోనే గూగుల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పెట్టుబడులకు రక్షణ ఉంటేనే పారిశ్రామికవేత్తలు వస్తారని, తద్వారానే రాష్ట్రంలో అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ మైదానంలో మంగళవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.


## జూబ్లీహిల్స్‌లో గెలిపిస్తే పెద్దమ్మ గుడి కట్టిస్తాం

కాంగ్రెస్ సర్కారు కూల్చిన పెద్దమ్మ గుడిని తిరిగి నిర్మిస్తామన్న బండి సంజయ్

హైదరాబాద్,అక్టోబర్21,(నిజం చెప్పుతాం)



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం రాజకీయ వేడిని మరింత పెంచుతోంది. బంజారాహిల్స్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిన పెద్దమ్మ గుడిని... జూబ్లీహిల్స్‌లో బీజేపీని గెలిపిస్తే పునర్నిర్మిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ప్రకటన చేశారు. బీజేపీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ఆయన, ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ అంటే కేవలం అద్దాల మేడలు కాదని, ఇక్కడ ఎన్నో బస్తీలు ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఈ బస్తీల అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశాయని ఆయన తీవ్రంగా విమర్శించారు.



## పాక్ క్రికెట్‌లో కలకలం

- పాకిస్థాన్ వన్డే కెప్టెన్సీ నుంచి మహమ్మద్ రిజ్వాన్‌పై వేటు
- కొత్త సారథిగా స్టార్ పేసర్ షాహీన్ షా అఫ్రిది నియామకం

అక్టోబర్21,(నిజం చెప్పుతాం)
పాకిస్థాన్ క్రికెట్‌లో కెప్టెన్సీ మార్పు తీవ్ర వివాదానికి దారితీసింది. వికెట్ కీపర్ బ్యాటర్ మహమ్మద్ రిజ్వాన్‌ను వన్డే కెప్టెన్సీ నుంచి తొలగించడం వెనుక సంచలన కారణాలు ఉన్నాయంటూ మాజీ ఆటగాడు రషీద్ లతీఫ్ చేసిన ఆరోపణలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. రిజ్వాన్ బహిరంగంగా పాలస్తీనాకు మద్దతు తెలపడమే అతని పదవికి ఎసరు తెచ్చిందని, ఈ నిర్ణయం వెనుక జట్టు వైట్ బాల్ ఫార్మాట్ హెడ్ కోచ్ మైక్ హెస్సన్ ఉన్నారని లతీఫ్ ఆరోపించాడు.

## ఈ నెల 24న దేశవ్యాప్త బంద్‌కు మావోయిస్టుల పిలుపు

లొంగిపోయిన మల్లోజుల, ఆశన్నలకు మావోయిస్టు రాష్ట్ర కమిటీ స్ట్రాంగ్ వార్నింగ్

- విప్లవోద్యమానికి తీవ్ర ద్రోహం చేశారంటూ రాష్ట్ర కమిటీ ఆగ్రహం
- అమరుల సాక్షిగా శిక్ష తప్పదని తెలంగాణ కమిటీ శపథం
- జగన్ పేరిట విడుదలైన అధికారిక లేఖ
- ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా నిరసనలంటున్న కేంద్ర కమిటీ



హైదరాబాద్,అక్టోబర్21,(నిజం చెప్పుతాం)
ఇటీవల జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టు నేతలు మల్లోజుల వేణుగోపాల్, ఆశన్నలకు మావోయిస్టు పార్టీ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. వారిని క్షమించేది లేదని, కఠినంగా శిక్షించి తీరుతామని స్పష్టం చేసింది. ఇదే సమయంలో, ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈ నెల 24న దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిస్తూ మరో ప్రకటన విడుదల చేసింది.

## శ్రీవారికి వెల్లువెత్తిన విరాళాలు

- టీటీడీ ట్రస్టులకు రికార్డు స్థాయిలో విరాళాలు
- 11 నెలల్లోనే రూ. 918.6 కోట్ల భారీ కానుకలు
- అన్నప్రసాదం ట్రస్టుకే అత్యధికంగా రూ. 338 కోట్లు
- ఆన్‌లైన్ ద్వారానే అధికంగా రూ. 579 కోట్ల విరాళాలు



అక్టోబర్21,(నిజం చెప్పుతాం)
తిరుమల శ్రీవారి భక్తులు తమ దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. టీటీడీ ఆధ్వర్యంలో నడిచే వివిధ ట్రస్టులకు గత 11 నెలల కాలంలో రికార్డు స్థాయిలో విరాళాలు వెల్లువెత్తాయి. 2024 నవంబర్ 1 నుంచి 2025 అక్టోబర్ 16వ తేదీ వరకు ఏకంగా రూ. 918.6 కోట్లు విరాళాలుగా అందినట్లు టీటీడీ వర్గాలు వెల్లడించాయి.ఈ విరాళాల్లో సింహభాగం శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకే దక్కింది. ఈ ఒక్క ట్రస్టుకే అత్యధికంగా రూ. 338.8 కోట్లు అందడం విశేషం. ఆ తర్వాతి స్థానాల్లో శ్రీవాణి ట్రస్టుకు రూ. 252.83 కోట్లు, శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీమ్‌కు రూ. 97.97 కోట్లు, ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ. 66.53 కోట్లు, ఎస్వీ గోసంరక్షణ ట్రస్టుకు రూ. 56.77 కోట్ల చొప్పున భక్తులు కానుకలు సమర్పించారు.ఆసక్తికరంగా భక్తులు నేరుగా విరాళాలు అందించడం కన్నా ఆన్‌లైన్ ద్వారానే ఎక్కువగా తమ విరాళాలను అందిస్తున్నారు.



## భారీగా పతనమైన పసిడి, వెండి ధరలు

- రికార్డు స్థాయుల నుంచి కిందకు జారిన బంగారం, వెండి ధరలు
- లాభాల స్వీకరణకు మొగ్గు చూపిన ఇన్వెస్టర్లు

పండుగ కొనుగోళ్లతో రికార్డు స్థాయికి చేరిన బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా నేలచూపులు చూస్తున్నాయి. ధనత్రయోదశి సందర్భంగా భారీగా నగల అమ్మకాలు జరిగిన మరుసటి రోజే, మంగళవారం ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో వెండి, పసిడి ధరలు గణనీయంగా పతనమయ్యాయి. సోమవారం చారిత్రక గరిష్ఠాలను తాకిన బంగారం, వెండి.. ఈరోజు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి.

# మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కటినంగా శిక్షించాలి





**- బీసీ జేఏసీ తుర్కపల్లి మండల అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్...**

తుర్కపల్లి, అక్టోబర్ 21(నిజం చెపుతాం) :వరంగల్ జిల్లాలోని కరీమాబాద్ ఉర్సు దర్గా వద్ద గల ఆటోస్టాండ్ దగ్గర ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహంను ద్వ%శీ%సం చేసిన దుండగుల పై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ తుర్కపల్లి మండల అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొప్ప వ్యక్తుల విగ్రహాలను ద్వ%శీ%సం చేసే వారి పైన పి డి యాక్ట్ నమోదు చేయాలనీ అన్నారు వెంటనే మరో పూలే విగ్రహంను ఏర్పాటు చేయాలనీ అధికారులను కోరారు.ఇలాంటి ఘటనలు మళ్ళీ పున రావృతం కాకుండా పోలీస్ అధికారాలు కఠినమైన చర్యలు చేపట్టాలన్నారు. లేని పక్షంలో బీసీలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్య మిస్తామని హెచ్చరించారు.

# నవీ ముంబైలో అగ్నిప్రమాదం.. నలుగురు మృతి

ముంబై: ముంబయిలోని బహుళ అంతస్తుల భవనంలో అగ్నిప్రమాదం సంభవించింది. దీపావళి వేడుకల సందర్భంగా సోమవారం రాత్రి వాషి సెక్టార్-14లోని రహేజా రెసిడెన్సీలో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో చిన్నారి సహా నలుగురు ప్రాణాలు కోల్పోగా, మరో 10 మందికి గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో పోలీసులు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మంటలు షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవించాయని, బహుళ అంతస్తుల భవనంలోని 10వ, 11వ అంతస్తులో మంటలు చెలరేగి, పై అంతస్తులకు వ్యాపించాయని, అధికారులు మంటలను అదుపులోకి తెచ్చారని అగ్నిమాపక శాఖ అధికారి తెలిపారు.మృతుల్లో ఆరేళ్ల బాలిక వేదిక సుందర్ బాలకృష్ణన్ కూడా ఉందని, మరణించిన ఇతరులను కమలా హిరల్ జైన్ (84), సుందర్ బాలకృష్ణన్ (44), పూజా రాజన్ (39) గా పోలీసులు గుర్తించారు. ముంబై, నవీ ముంబైలలో ఇటీవల జరిగిన వరుస అగ్ని ప్రమాదాల తర్వాత ఈ సంఘటన జరిగింది.

# "పేదరిక నిర్మూలనకు పునాదులు నిర్మించిన మహనీయుడు " ఎస్ఆర్ శంకరన్ "



1934 అక్టోబర్ 22 సరిగలతూర్ తంజాపూర్ జిల్లా తమిళనాడు రాష్ట్రం ఒక సనాతన హిందూ బ్రాహ్మణ కుటుంబ నేపథ్యం, దేశ స్వాతంత్ర పోరాట ఉద్యమ కాలం, తమిళనాడులో బ్రాహ్మణ భావజాలానికి వ్యతిరేకంగా పెరియర్ రామస్వామి లాంటి గొప్ప నాయకుల సాంఘిక పోరాటాలు జరుగుచున్న ఉద్యమాల సమయంలో అన్ని పోరాటాలను పరిశీలన చేసుకుంటూ ఎదిగిన వ్యక్తి ఎస్సార్ శంకరన్, మధురైలో కామర్స్ డిగ్రీ పూర్తి చేసుకుని 1956 సంవత్సరంలో మొదటి పరీక్షలోనే 22 సంవత్సరాల వయసులో 1957 బ్యాచ్ ఐఏఎస్ కు సెలెక్ట్ అయ్యారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నంద్యాల ,కర్నూల్, ఆదిలాబాద్, ఖమ్మం ,నెల్లూరు జిల్లాలలో సబ్ కలెక్టర్ గా కలెక్టర్ గా" పేద ప్రజల కలెక్టర్ "గా ఆయన పనిచేసినన్ని రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటూ దళిత గిరిజన ప్రజల పక్షపాతిగా పనిచేశారు .ఆదివాసి గిరిజనులకు 1/70 చట్టాల మీద అవగాహన భూమిపై వారికి హక్కులు కల్పించారు వ్యవసాయం చేయటం ద్వారా వారి యొక్క ఆర్థిక స్థితి మెరుగుపరచడం కొరకు భూములపై హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి ఎస్ఆర్ శంకర్ గారు నెల్లూరు జిల్లా కలెక్టర్ గాపనిచేస్తున్న రోజుల్లో మహిళా డిగ్రీ కళాశాలకు సరైన మౌలిక వసతులు లేని సందర్భంలో తన బంగ్లానే డిగ్రీ కళాశాల నిర్వహించడానికి ఉత్తర్వులు జారీ చేసిన గొప్ప మహనీయులు ఆయన వద్దకు వచ్చే పేదలకు తన జీతం డబ్బుల నుండి ఆర్థిక సహాయం చేసేవారు "పెళ్లి చేసుకుంటే స్వార్థం పెరుగుతుందని జీవితాంతం బ్రహ్మచారి"గా ఉన్నారు "అంటరానితనం అంటే తెలియని వాడు అంటరాని వాళ్లను ప్రేమగా చూసుకునేవారు" సనాతన హిందూ బ్రాహ్మణ కులంలో పుట్టిన శంకరన్ గారు అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని తూ.చా తప్పకుండా పాటించిన గొప్ప అంబేద్కర్ వాది ఆదర్శప్రాయుడు అంకితభాగల మానవతావాది.వేలాది మంది దళితుల అభివృద్ధికి అవరోధంగా మారిన వెట్టి చాకిరిని 1976లో బ్రాండెడ్ లేబర్ ఆక్ట్ ను తీసుకువచ్చి సమాజాభివృద్ధికి పునాదులు వేశాడు. అంబేద్కర్ గారు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులపై అవగాహన కల్పిస్తూ వారిని తమకాళ్ళపై తమ నిలబడేటట్టు చేశారు. వెట్టిచాకిరీ చట్టం అమలు కావడంతో రాష్ట్రంలో శంకరన్ గారికి పరిపాలన పరంగా ప్రభుత్వం పై ఒత్తిడి పెరిగింది ఆ సమయంలోనే త్రిపుర రాష్ట్రం లో సిపిఎం పార్టీ అధికారంలోకి రావడంతో నృపేన్ చక్రవర్తి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎస్ఆర్ శంకరన్ గూర్చి విని వీరిని తమ ప్రభుత్వంలో ప్రభుత్వ కార్యదర్శిగా నియమించారు ."ఎస్సార్ శంకరన్ గారు నృపెన్ చక్రవర్తి ఇద్దరూ బ్రహ్మచారులు "కావడం వలన ఇద్దరు ఎక్కువ సమయం ప్రజల సామాజిక ఆర్థిక సాంఘిక స్థితిగతుల మార్పు కొరకు ఎంతో కృషి చేశారు. కొత్తగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీఆర్ గారి నాయకత్వంలో టిడిపికి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నాటి సీఎం ఎన్టీఆర్ గారి ఆహ్వానం మేరకు తిరిగి ఆంధ్రప్రదేశ్ కి రావడం జరిగింది 1985లో కారంచేడు లో దళితులపై జరిగిన మారణకాండ దాడులు చుండూరులో దళితుల ఊచకోత ఈ దాడులు జరుగుతున్న సమయంలో %వా=% శంకరన్ గారు ప్రిన్సిపల్ సెక్రటరీగా సాంఘిక సంక్షేమ శాఖలో ఉన్నారు దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టడం కొరకు 1989 లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ తీసుకువచ్చారుఒక జాతి మరొక జాతి పై దాడులు దౌర్జన్యాలు చేయడం సరికాదని గిరిజనులకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ ఐటీడీఏ స్థాపించారు1984లో దళితుల స్థితిగతులు విద్య ద్వారా మాత్రమే మారుతాయని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని అమలుపరచడంలో భాగంగా సాంఘికంగా వెనుకబడి ఉన్న అంటరాని వారిగా పిలువబడుతున్న దళితులకు ప్రత్యేకమైన గురుకులాలను స్థాపించాలని నాటి ముఖ్యమంత్రి గారికి సిఫార్సు చేశారు ఎన్టీఆర్ గారిని ఒప్పించి సాంఘిక సంక్షేమ గురుకులాలను పెట్టించారు.సామాజికంగా ఆర్థికంగా తరతరాలుగా అణిచివేతకు గురి అవుతున్న దళిత బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని వారు యాచించే స్థాయి నుండి శాసించే స్థాయికి ఎదగాలని పరితపించారు. జిల్లాకు రెండు చొప్పున బాల బాలికలకు 23 జిల్లాల్లో 46 గురుకుల పాఠశాలలు స్థాపించి దీనికి ప్రత్యేకమైన ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థ సొసైటీని ఏర్పాటు చేసి కార్యదర్శిగా పనిచేశారు .40 సంవత్సరాల క్రితమే దార్శనికత గల మహనీయుడి ముందుచూపుతో వారు తీసుకున్న నిర్ణయం నేడు తెలుగు రాష్ట్రాలలో నాటి సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవస్థ నేడు శాఖలుగా, కొమ్మలుగా విస్తరించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల గురుకులాల సంస్థల రూపంలో, మహావృక్షాలై ఎదిగి ప్రతి కుటుంబం ఆర్థిక స్వాలంబన సాంఘిక సామాజిక హోదా పొందుతున్న ,ప్రతి కుటుంబం ఎస్ ఆర్ శంకరన్ గారి ఆలోచన విధానం అమలు కొరకు నడుం బిగించినట్లయితే వారు కలలు కన్నా సాంఘిక ,సామాజిక, రాజకీయ, ఆర్థిక ,అంతరాలు లేని సమాజాన్ని నిర్మించడమే నిజమైన ఘననివాళి



ధన్యవాదములతో...
విశ్లేషకులు కామేపల్లి లక్ష్మయ్య
9493984508.

# యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షా పదవికి నామినేషన్ దాఖలు చేసిన ధనావత్ శంకర్ నాయక్.

తుర్కపల్లి, అక్టోబర్ 21(నిజం చెపుతాం) : జిల్లా డీసీసీ ఆఫీసు లో ఏఐసిసి పరిశీకులు శరత్ రౌత్ కి,ఎమ్మెల్యే మట్ట నాగ రాగమయి కి రంగనాథ్ కు శంకర్ నాయక్ నామినేషన్ పత్రాలు సమర్పించారు.అనంతరం అయన మాట్లాడుతూ నేను కాంగ్రెస్ పార్టీలో గత 25 సంవత్సరాల నుండి పని చేస్తున్నాని నేను గతంలో జడ్పీటీసీ, సర్పంచ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా మరియు యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ అధ్యక్షులుగా ప్రస్తుతం తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పని చేస్తున్నాని తెలిపారు.నాకు డీసీసీ అధ్యక్షులుగా అవకాశం ఇస్తే రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రిని చేయడానికి మరియు త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో అత్యధికంగా పార్టీ జడ్పీటీసీ, ఎంపిటిసి, సర్పంచ్ లు గెలిపోయడానికి మరియు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రెండవసారి అధికారంలోకి రావడానికి కృషీ చేస్తున్నానాని తెలిపారు.ఈ



కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, ధ్యాప కృష్ణ రెడ్డీ, డీసీసీ ప్రధాన కార్యదర్శి కోలుకొండ యాదగిరి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు నూనెముంతుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**-పశువైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి**

రాజపేట,అక్టోబర్ 21(నిజంచెపుతాం)పాడి రైతులు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి చంద్రారెడ్డి అన్నారు.మండలంలోని నిజాల గ్రామంలో మంగళవారం జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ. పశువుల్లో గాలికుంటు వ్యాధి వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని,ఆవు,గేదెల్లో ఈ వ్యాధి వలన పాల ఉత్పత్తి తగ్గి,మేత తినకపోవడం,జ్వరంతో బాధపడడం,చూడు గేదెలు,ఆవులు ఈడ్చుకుపోవడం,పనిచేసే ఎద్దులు,కోడెదూడలు పని చేసే సామర్థ్యం తగ్గిపోవడం జరుగుతుందన్నారు.అదేవిధంగా రైతు సోదరులందరూ పప్పు జాతి పశుగ్రాసాలు సాగు చేసుకున్నట్లయితే దాణ ఖర్చు తగ్గి,పాల ఉత్పత్తి పెరిగి రైతుకు



ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది తిప్పర్తి, శ్రీకాంత్,అజయ్ కుమార్,బర్మా వరుణ్ మరియు మాజీ సర్పంచ్ గుంటి మధుసూదనరెడ్డి,పాడిరైతులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

**-రాజపేట ఎస్ఐ అనిల్ కుమార్**

రాజపేట,అక్టోబర్ 21(నిజంచెపుతాం) శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అమరులైన పోలీసుల త్యాగం చిరస్మరణీయమైందని రాజపేట ఎస్ఐ అనిల్ కుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాజపేట మండల కేంద్రంలో ఎంఇఎఫ్ నేత ఇంజ మహేష్,బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఇందిరాగాంధీ విగ్రహం నుండి గాంధీ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జూకంటి ప్రవీణ్ కుమార్,ఇంజ మహేష్ లు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల వారోత్సవాలను జయప్రదం చేయాల్సిన బాధ్యత నేటి సమాజంపై ఉంది అన్నారు.పోలీస్ అమర వీరుల కుటుంబాలను



ఆదుకోవాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ చీర మహిపాల్,కానిస్టేబుల్లు రాజు నాయక్,మహేష్,స్థానిక యువజన సంఘం నాయకులు గంధమల్ల సురేష్, మాంటిస్సోరి అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పోలీసుల కృషి

**-ఏసీపీ శ్రీనివాస్ నాయుడు, రూరల్ సీఐ శంకర్ గౌడ్**

**-యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు**

యాదగిరిగుట్ట,అక్టోబర్21(నిజంచెపుతాం)ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పోలీసులు కృషి చేస్తున్నారని , సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు నిరంతరం జీవితాన్ని అంకితం చేసి పనిచేస్తున్నారని యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాస్ నాయుడు,రూరల్ సీఐ శంకర్ గౌడ్ అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం యాదగిరిగుట్ట లో యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఏసీపీ శ్రీనివాస్ నాయుడు,రూరల్ సీఐ శంకర్ గౌడ్ లు మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతల విషయంలో పోలీసులది కీలకపాత్ర అని అన్నారు.పోలీసులకు అన్ని వర్గాల వారు,ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ అనేకమంది పోలీసులు విధి నిర్వహణలో అమరులు అయ్యారని,వారి త్యాగాలు మరువలేనివని అన్నారు. యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ గౌరవ అధ్యక్షులు కళ్లెం సంపత్,అధ్యక్షులు బూడిద శ్రీహరి మాట్లాడుతూ పోలీసుల త్యాగాలు మరువలేనివని అన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలను ఫణంగా పెట్టి పోలీసులు పనిచేస్తున్నారని,వారి సేవలను కొనియాడారు.అనేక మంది పోలీసులు తమ జీవితాలను ప్రజల కోసం త్యాగం చేశారని అన్నారు.పోలీసులకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని,అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలని వారు పిలుపునిచ్చారు.సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లి విరిసేలా



పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి అని అన్నారు.ప్రతి సంవత్సరం వారిని స్మరించుకోవడంతోపాటు,వారి ఆశయ సాధనకు అంకితమై ప్రతి ఒక్కరం పని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం చిత్రపటానికి యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ జర్నలిస్టులు, పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారికి నివాళిగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, సుధాకర్, యాదయ్య ఇతర పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందితో పాటు యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ గౌరవ అధ్యక్షులు కళ్లెం సంపత్ , యూనియన్ అధ్యక్షులు బూడిద శ్రీహరి,వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిహెచ్ శేఖర్,ఆకుల గిరిబాబు, ఉపాధ్యక్షులు పుట్ట హనుమంత్, సోలాపూర్ వెంకటేష్,ప్రధాన కార్యదర్శి ఇండ్ల మచ్చేందర్, సెక్రటరీ జనరల్ ఏలూరి విక్రమ్, కోశాధికారులు ఆరుట్ల కిషోర్ కుమార్,డంగు నరేందర్,ప్రచార కార్యదర్శి మొగిలిపాక కనకరాజు, సంయుక్త కార్యదర్శులు కొల్ల సందీప్ రెడ్డి,బి అమర్ నాథ్, కార్యవర్గ సభ్యులు క్రాంతి, సుక్కల సంజీవ,శిఖ సాయి కిషోర్ , కర్రె గణేష్,మీస వెంకటేష్, ఓరుగంటి శివకుమార్,బూడిద బలరాం తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఈనెల 25న యాదవుల సదర్ సందడి కార్యక్రమం

**- స్థానిక ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం యాదవ్ కు ఆహ్వానం**

**- చౌటుప్పల్ పట్టణ,మండల యాదవ కుల సంఘం**

చౌటుప్పల్,అక్టోబర్21(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీ పార్క్ ఆవరణలో ఈనెల 25న జరిగే యాదవుల"సదర్ సందడి"కార్యక్రమంలో పాలు పంచుకోవాలని స్థానిక ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం యాదవ్ కు చౌటుప్పల్ పట్టణ మరియు మండల యాదవ కుల సభ్యులు,పెద్దలు ఎమ్మెల్సీ నివాసానికి వెళ్లి వారికి ఆహ్వాన పత్రిక అందజేశారు.అనంతరం ఎమ్మెల్సీ సత్యం కు యాదవ కుల సంఘం ఆధ్వర్యంలో శాలువను కప్పి శుభాకాంక్షలు



తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా వస్తానని వారికి మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పట్టణ మరియు మండల యాదవ కుల సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం

**- ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా**



చౌటుప్పల్,అక్టోబర్ 21(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం బస్టాండ్ ఆవరణలో చౌటుప్పల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దీపావళి అమావాస్య రోజున అమావాస్య అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోమవరపు సత్తయ్య గుప్తా వచ్చి అయన చేతుల మీదుగా అన్న ప్రసాదము పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సత్తయ్య గుప్తా మాట్లాడుతూ.. అమావాస్య రోజున తన చేతుల మీదుగా అన్నదానం చేయడము తాను ఎంతో పుణ్యం చేసుకున్న సంతోషం అవుతుందని అన్నారు.పేదలకు అన్నప్రసాదం ప్రతి అమావాస్య రోజున పంపిణీ చేయడము ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కామశెట్టి చంద్రశేఖర్ గుప్తా,తడకమళ్ళ శ్రీనివాస్,నీలా రమేష్ గుప్తా,గజ్జల భాస్కర్, దాచేపల్లి విజయ్ గుప్తా,దాచేపల్లి రఘు,వి.కిరణ్,అశోక్,కేదార్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టానికి విలువ రావాలంటే కొనుగోలు కేంద్రానికే పంట తీసుకురండి : మొగులగాని మల్లేశం






ఆలేరు అక్టోబర్ 21 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ మొగులగాని మల్లేశం ప్రారంభించారు.ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ రైతులు చాలా శ్రమతో పంట పండిస్తారు.ఆ శ్రమ వృథా కాకుండా ఉండాలంటే ప్రభుత్వ కేంద్రాల వద్దనే అమ్మాలనీ,మధ్యవర్తుల మాయమాటలకు లోనై నష్టపోవద్దు అని,ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకువచ్చే ముందు ఇంటి వద్దే పూర్తిగా ఆరబోసి,తేమ శాతం తగ్గించేలా చూసుకోవాలని తెలిపారు.మట్టి,రాళ్ళు,తాలు కలిసిపోకుండా జాగ్రత్త పడితేనే రైతులకు క్వింటాలుకు సరైన ధర లభిస్తుందనీ, ఏ గ్రేడు పంటకు ₹2,389,సాధారణ రకానికి ₹2,369 ధర అందుతుందని వివరించారు.అలాగే కొనుగోలు కేంద్రంలో ఏవైనా సమస్యలను ఎదురైతే వెంటనే కొనుగోలు నిర్వాహకులకు తెలియజేయాలని సూచించారు.తొందరపడి దళారులకు పంట అమ్మితే రైతులు మోసపోయే ప్రమాదం ఉంది.అందువల్ల కేంద్రాల ద్వారానే లావాదేవీలు జరపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతే మైసయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు,మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య,పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేష్,నాయకులు గాదె సోమిరెడ్డి,చాడ రాజు,దూడల రమేష్,బండపల్లి మహేష్,రమేష్,రైతులు,హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఈనెల 25న యాదవుల సదర్ సందడి కార్యక్రమం

**- స్థానిక ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం యాదవ్‌కు ఆహ్వానం**
**- చౌటుప్పల్ పట్టణ, మండల యాదవ కుల సంఘం**



చౌటుప్పల్,అక్టోబర్21(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీ పార్క్ ఆవరణలో ఈనెల 25న జరిగే యాదవుల"సదర్ సందడి"కార్యక్రమంలో పాలు పంచుకోవాలని స్థానిక ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం యాదవ్ కు చౌటుప్పల్ పట్టణ మరియు మండల యాదవ కుల సభ్యులు,పెద్దలు ఎమ్మెల్సీ నివాసానికి వెళ్లి వారికి ఆహ్వాన పత్రిక అందజేశారు.అనంతరం ఎమ్మెల్సీ సత్యం కు యాదవ కుల సంఘం ఆధ్వర్యంలో శాలువను కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా వస్తానని వారికి మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పట్టణ మరియు మండల యాదవ కుల సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

# పత్తి రైతులందరూ కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలి

**- వ్యవసాయ అధికారి శివకుమార్**



ఆలేరు అక్టోబర్ 21 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక మరియు రాఘవాపురం గ్రామాల ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు పత్తి విక్రయ విధానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా కొలనుపాక వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ మాట్లాడుతూ కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సి.సి.ఐ) వారు పత్తి కొనుగోళ్ల కోసం నూతనంగా ప్రవేశపెట్టిన "కపాస్ కిసాన్" మొబైల్ యాప్ ద్వారా రైతులు తమ పత్తిని కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పీ) కింద విక్రయించవచ్చని వివరించారు.రైతులు తప్పనిసరిగా "కపాస్ కిసాన్" యాప్‌ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని, తమ మొబైల్ నంబర్ మరియు ఓ.టి.పీ ద్వారా లాగిన్ అవ్వాలని సూచించారు.పత్తిని అమ్మాలంటే ముందుగా యాప్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని,తాము ఎంపిక చేసుకున్న మిల్లుకు స్లాట్ బుక్ చేసిన రోజు పత్తిని తీసుకెళ్లి విక్రయించవచ్చని తెలిపారు.2025-26 పంట సంవత్సరంలో కనీస మద్దతు ధర కింద పత్తిని విక్రయించాలనుకునే ప్రతి రైతు ఈ యాప్‌ను తప్పక వినియోగించుకోవాలని ఆయన సూచించారు.పత్తి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పారదర్శకమైన కొనుగోలు విధానాన్ని అమలు చేస్తోందని తెలిపారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



వేలేరు అక్టోబర్ 21(నిజం న్యూస్ )వేలేరు హన్మకొండ జిల్లా వేలేరు మండలం ఎర్రబెల్లి గ్రామములోని రేణ శ్రీనివాస్ క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. రేణ శ్రీకాంత్ నేను ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాను నా తండ్రి రేణ శ్రీనివాస్ ఎర్రబెల్లి గ్రామంలో కుటుంబ పోషణ నిమిత్తం రోజు కూలి చేసుకొని జీవనం కొనసాగించేవాడు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనలేక వ్యవసాయ బావి వద్ద క్రిమిసంహారక మందు తాగినాడు, తన బాబాయ్ అయిన మల్లయ్య రేణ శ్రీకాంత్ కు ఫోన్ చేసి మీ నాన్న పురుగుల మందు తాగడని సెల్ ఫోన్లో తెలుపగా బావి దగ్గర ఉన్న గ్రామస్తులు హుటా హుటిన గవర్నమెంట్ హుజురాబాద్ హాస్పిటల్ తరలించారు,కొడుకు శ్రీకాంత్ డాక్టర్ ను అడిగి తెలుసుకోగా అప్పటికే ప్రాణం పోయిందని చెప్పారు. వేలేరు మండలం ఎస్ఐ అజ్మీర సురేష్ రేణ శ్రీకాంత్ ను అతని తండ్రి శ్రీనివాస్ పూర్తి వివరాలు అడిగి తెలుసుకోగా తన కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు కారణమని చెప్పడం జరిగింది,ఈ కేసును ఎస్సై అజ్మీర సురేష్ కేసు నమోదు చేశారు.

# విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం





**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్.,**



రామగుండం అక్టోబర్ 21, (నిజం న్యూస్)శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు త్యాగం,సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కుంటూ..ముందుకు వెళ్లే యోధులు. విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో.. అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా..గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ చదివి వినిపించారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న, రామగుండం పోలీస్ కమిషనర్ తో పాటు, మంచిర్యాల జిల్లాల కలెక్టర్ కుమార్ దీపక్,పెద్దపల్లి డిసిపి కరుణాకర్,ఆర్ జి వన్ జి.ఎం లలిత్ కుమార్, ఎన్టీపీసీ,ఆర్.ఎఫ్ సి.ఎల్ అధికారులు ఏ.సి.పిలు,ఇన్స్ స్పెక్టర్లు,ఆర్.ఐలు ఎస్ ఐ లు,ఆర్ ఎస్ ఐ లు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు,ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప,ఆర్.ఐ మల్లేశం సారధ్యంలో సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ర చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది,అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా..పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభావులని,పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ,ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడాలని,ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి,నీతీ, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని,వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని,వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని,వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో.. అమరవీరుల కుటుంబ సభ్యులకు అందించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పోలీస్ అండగా ఉంటుందని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వచ్చినట్లైతే సంబందించిన ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో.. అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్,పెద్దపల్లి డిసిపి కరుణాకర్,గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్,ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్,ఎవో శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు,వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు,ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు,సిపిఓ సిబ్బంది,స్పెషల్ పార్టీ ఏఆర్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియా ఆసుపత్రిలో విషాదం..





**- గర్భంలోనే ఆడ శిశువు మృతి**

రామగుండం అక్టోబర్ 21, (నిజం న్యూస్)పెద్దపల్లి జిల్లా,గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో..విషాదం చోటుచేసుకుంది. గోదావరిఖని కి చెందిన కాంపెల్లి లింగయ్య అనే సింగరేణి కార్మికుని కుమార్తె సుప్రియను,ఇటీవల డెలివరీ కోసం సింగరేణి ఆసుపత్రిలో చేర్పించారు.సాధారణ పరీక్షలు చేసిన వైద్యులు నిర్లక్ష్యం చేయడంతో..పురిటిలోనే ఆడ శిశువు మరణించిందని కుటుంబ సభ్యులుఆరోపిస్తున్నారు.సకాలంలో వైద్యులు చికిత్స అందించక పోవడంతోనే,డెలివరీ కాకముందే ఆడ శిశువు మరణించిందని కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఆవరణలో.. ఆందోళనకు దిగి,బోరున విలపించారు.వెంటనే ఆపరేషన్ చేస్తే శిశువు బతికేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆస్పత్రిలో వైద్యులు,అత్యవసర చికిత్స అందుబాటులో..లేదని బిజెపి నాయకులు కొండపర్తి సంజీవ్ ఆరోపించారు.ఆసుపత్రిలో బంధువులతో పాటు,బిజెపి నాయకులు బైఠాయించి నిరసన ప్రదర్శన చేశారు.కార్మికుడు కష్టపడి పనిచేసి లాభాలు గడిస్తే కుటుంబ సభ్యులకు చికిత్స అందించడంలో.. వైద్యులు నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు.కనీసం స్కానింగ్ మిషన్ అందుబాటులో లేకపోవడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు.పరిస్థితి కావడంతో..పోలీసులు, సింగరేణి ఎస్ %డ%ఎన్ పి సి సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని,పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు ప్రస్తుతం ఆసుపత్రి పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# ఖో ఖో జట్లకు క్రీడా దుస్తులు అందజేసిన డా. పుల్లూరి శ్రీనివాస్ గౌడ్





నర్సంపేట నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి అక్టోబర్ 21(నిజం న్యూస్)వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో శివాని పబ్లిక్ స్కూల్, మహేశ్వరంలో వారం రోజులుగా కొనసాగిన తెలంగాణ రాష్ట్ర పురుషుల ఖో ఖో శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ఎస్సార్ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్, వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్ ఎలెక్ట్ డా. పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ గారు హాజరై, తెలంగాణ రాష్ట్ర స్త్రీ, పురుషుల ఖో ఖో జట్లకు క్రీడా దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగా డా. పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ, "వారం రోజుల పాటు కఠినంగా శిక్షణ పొందిన తెలంగాణ ఖో ఖో జట్టు అక్టోబర్ 24 నుండి 26 వరకు కర్ణాటక రాష్ట్రంలోని దావనగిరిలో జరగనున్న సౌత్ జోన్ నేషనల్ టోర్నమెంట్ లో రాష్ట్రాన్ని ప్రాతినిధ్యం వహించనుంది. క్రీడాకారులు ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరచి తెలంగాణ రాష్ట్రానికి, వరంగల్ జిల్లాకు గౌరవం తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు.కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా శివాని గురుకుల విద్యాసంస్థల చైర్మన్ మోతే సమ్మి రెడ్డి గారు, మాంటిసోరి స్కూల్ చైర్మన్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాటి కృష్ణమూర్తి గౌడ్ గారు, వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యాం ప్రసాద్ గారు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.ఈ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ బాధ్యులు కోట రాంబాబు గారు మరియు వీరగోని స్వప్న గౌడ్ గారు సమన్వయించారు. కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ నర్సంపేట, ఖానాపూర్ జోన్ సెక్రటరీ కందుల స్వామి గౌడ్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు గూడెపు బిక్షపతి, గుండేటి రవీందర్ గౌడ్, చెన్నబోయిన రామదాస్, గుగులోతు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# జ్ఞానదీపాలతో మెరిసిన నర్సంపేట లీడ్ గ్రంథాలయం

**- విద్యా వెలుగులతో దీపావళి సంబరాలు**
**%-% పుస్తకం ఆకృతిలో కొత్త ఆవిష్కరణ**



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి అక్టోబర్ 21 నిజం న్యూస్ నర్సంపేటలోని లీడ్ గ్రంథాలయంలో "పుస్తకం ఆకృతిలో దీపావళి" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. దీపావళి పర్వదినాన్ని పుస్తకాలతో అనుసంధానం చేస్తూ గ్రంథాలయంలో దీపాలు, పువ్వులతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ మాట్లాడుతూ పుస్తక పఠనం మన జీవితానికి వెలుగునిచ్చే దీపం లాంటిదని, ప్రతి ఒక్కరూ జ్ఞానాన్ని అందించే పుస్తక దీపాలను తమ ఇళ్లల్లో వెలిగించాలని అన్నారు. లీడ్ గ్రంథాలయం ప్రధాన నిర్వాహకురాలు శోభారాణి మాట్లాడుతూ పుస్తకాల ప్రాధాన్యత విద్యార్థులకు తెలియడానికి ఇలా వినూత్నంగా దీపావళి నిర్వహించినట్లు తెలిపారు. గ్రంథాలయ ప్రాంగణం విద్యా వెలుగులతో మరియు దీపాల కాంతులతో మెరిసిపోయింది. ఈ వేడుక ద్వారా విద్య మరియు వెలుగుల సమ్మేళనంగా ఒక స్ఫూర్తిదాయకమైన సందేశం చేరిందని సోషల్ మీడియా వేదికగా పలువురు మేధావులు, సాహితీవేత్తలు అభినందించారు.

# ఉదండాపూర్ భూసేకరణ అక్రమాలు బయటపెడతాం

**- జరిగిన అక్రమాలపై మరోసారి ఫిర్యాదు చేస్తాం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ**



జడ్చర్ల అక్టోబర్ 21, (నిజం చెపుతాం)ఉదండాపూర్ ప్రాజెక్టులో భాగంగా గతంలో చేసిన భూసేకరణకు సంబంధించిన పరిహారం చెల్లింపులో జరిగిన అక్రమాలన్నీ బయటపెట్టి, బాధ్యులైన ప్రతిఒక్కరిపై చర్యలు తీసుకొనేలా చూస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ అక్రమాలకు సంబంధించి కొంతమందికి ప్రస్తుతం నోటీసులు వచ్చాయని వారితో పాటుగా భూములు లేకపోయినా గైరాన్ భూదాన్ భూములపై కూడా పరిహారాలు దిగమింగిన వారందరినీ బయటికి లాగుతామని హెచ్చరించారు. ఈ అక్రమాలకు సంబంధించిన బాధితులు ప్రజలు కూడా తమ వద్ద ఉన్న సమాచారం కూడా తనకు అందించాలని కోరారు. ఉదండాపూర్ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పరిహారాల చెల్లింపులో భారీ అవినీతి జరిగిందని అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని తాను గతంలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వానికి ఫిర్యాదు చేసానని మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి గుర్తు చేసారు. అయితే ఉదండాపూర్ భూసేకరణ పరిహారాల చెల్లింపులో ఎలాంటి అక్రమాలు జరగలేదని అలా జరిగి ఉంటే అందుకు ఆధారాలు చూపాలంటూ అప్పట్లోనే బీఆర్ఎస్ నాయకులు చెప్పారని తెలిపారు. అయితే ఇదే విషయంగా పోలేపల్లి సర్వే నెంబర్ 554 సర్వే నెంబర్ లో భూములు లేకపోయినా ఎకరానికి రూ.12 లక్షలు చొప్పున అక్రమంగా పరిహారాలు పొందారనే విషయంగా రెవెన్యూ అధికారులు విచారణ చేసి ఈ ఒక్క సర్వే నెంబర్ మీదనే 23 మంది వ్యక్తులు అక్రమంగా రూ.3.84 కోట్ల రుపాయల పరిహారాన్ని దండుకున్నారని గుర్తించారని వెల్లడించారు. ఈ విషయంగా రెవెన్యూ అధికారిణి పద్మజ నిగ్గు తేల్చిన నిజం ఆధారంగా ప్రస్తుతం 23 మందికి నోటీసులు జారీ చేస్తున్నారని వారు దిగమింగిన కోట్లాది రుపాయల మొత్తాన్ని రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద వసూలు చేయడానికి చర్యలు చేపట్టారని వివరించారు. అయితే ఉదండాపూర్ లో జరిగిన అనేక అక్రమాలలో ఇది ఒకటి మాత్రమేనని, ఇంకా బయటకు రావాల్సిన అక్రమాలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. ఒకరి పేరిట ఉన్న పట్టా భూముల పరిహారాన్ని మరొకరి ఖాతాలోకి బదిలీ చేయడం అసలు పట్టాదారులకు మొండి చేయి చూపడం మాత్రమే కాకుండా గైరాన్ భూదాన్ లకు సంబంధించిన భూముల పేరిట కూడా అక్రమార్కులు కోట్లు దండుకున్నారని విమర్శించారు. జరిగిన ఈ అక్రమాలన్నింటినీ బయటకు తీసుకొస్తామని, అక్రమార్కులపై చర్యలు తీసుకొనేలా చూస్తానని ప్రకటించారు. ఈ అక్రమాలన్నీ అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నేతల అండదండలతో అప్పుడు పని చేస్తున్న రెవెన్యూ అధికారులే చేసారనే విషయం తన దృష్టికి వచ్చిందని అనిరుధ్ రెడ్డి చెప్పారు.తమకు తెలిసిన సమాచారాన్ని క్లుప్తంగా కాగితాలపై రాసి తనకు నేరుగా అందజేయాలని తాను అందుబాటులో లేకపోతే తన క్యాంపు కార్యాలయంలో ఉండే పీఆర్వోకు నేరుగా లేదా వాట్సాప్ నెంబర్. 9392017899 ద్వారా గానీ సమాచారం అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఉదండాపూర్ అక్రమాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని తాను ప్రభుత్వానికి మరోసారి ఫిర్యాదు చేయనున్నట్లు అనిరుధ్ రెడ్డి వివరించారు.

# 1వ వార్డులో గల్లీలు చెత్తతో మునిగిపోతున్నాయి

**- మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం ఆవేదన**
**- " ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో- చర్యలు తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం విజ్ఞప్తి "**





నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జి అక్టోబర్ 21(నిజం న్యూస్)నర్సంపేట పట్టణంలోని 1వ వార్డు పరిస్థితి రోజురోజుకీ దారుణంగా మారుతోందని మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం ఆవేదన వ్యక్తం చేశారు.గత కొంతకాలంగా చెత్త ఎక్కడ పడితే అక్కడ పేరుకుపోయి, రోడ్ల ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి, ప్రజలు నడవడానికి కూడా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. డ్రైనేజీ కాలువలు ఎప్పటి నుంచో శుభ్రం చేయకపోవడంతో మురికితో నిండిపోయి, నీరు నిలిచిపోయి, దుర్వాసన వ్యాపిస్తోందని ఆయన తెలిపారు.అపరిశుభ్ర వాతావరణంతో దోమల ఉత్పత్తి పెరిగి, ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో మట్టి రోడ్లు పూర్తిగా బురదమయమై, నడవడానికీ వీలు లేని పరిస్థితి ఏర్పడిందన్నారు.చెత్త బండీ ప్రతి రోజు రావాల్సిన చోట, వారానికి ఒకసారి వస్తే ప్రజలు ఎక్కడ చెత్త వేయాలో తెలియని స్థితి ఏర్పడుతోందని తెలిపారు.అలాగే మిషన్ భగీరథ పైపులైన్లు లీకేజై డ్రైనేజ్ నీటిలో కలుస్తుండడంతో తాగునీరు కలుషితం అవుతున్నదీ, ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం ప్రజల ఆందోళనకు గురి చేస్తోందని ఆయన అన్నారు.వార్డులోని పలుచోట్ల వీధి దీపాలు కాలిపోయి నెలలుగా అప్రభుత్వంగా ఉన్నాయి ౦ రాత్రి వేళల్లో చీకటి, చెత్తాచెదారంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు."ఇప్పటికైనా కమిషనర్ గారు 1వ వార్డులోని గల్లీలను స్వయంగా పరిశీలించి, పిచ్చి మొక్కలను తొలగించి, డ్రైనేజీ శుభ్రం చేయించి, బ్లీచింగ్ పౌడర్ చల్లించి, ప్రతి గల్లీలో ఫాగింగ్ చేయించే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను," అని మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం తెలిపారు.

# ఆశ్రమ పిల్లలకు పటాకులు,స్వీట్స్ అందించిన నాయకులు

**-ఆశ్రమ పిల్లలతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్న డ్యాన్సర్ వర్షిణి వరుమణి**
**- ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్**




రామగుండం అక్టోబర్ 2,(నిజం న్యూస్)దీపావళి పండుగ సందర్భంగా రామగుండం తబితా ఆశ్రమంలో ఉన్న, నిస్సహాయ పిల్లలకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో పటాకులు,స్వీట్స్ పంపిణీ చేయడం జరిగిందని ఆ సంస్థ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఆశ్రమంలోని పిల్లలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ,వారితో కలిసి దీపావళి పటాకులు కాలుస్తూ..వేడుకలు జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత కొన్ని సంవత్సరాలుగా ఆశ్రమంలో ఉన్న పిల్లలకు వివిధ పండుగల పర్వదినాల్లో వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి,వారికి తల్లితండ్రుల లేని లోటును భర్తీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.అదేవిధంగా ఆశ్రమం లో ఉన్న పిల్లలు బాగా చదువుకుని మంచి ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా గోదావరిఖని కి చెందిన డ్యాన్స్ మాస్టర్,సర్వేష్ తో పాటు డ్యాన్సర్ వర్షిణి కూడా పాల్గొని, పిల్లల మధ్య దీపావళి వేడుకలు చేసుకున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో..సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్,అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్,ఆశ్రమం నిర్వాహకులు వీరేంద్ర నాయక్ లు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థికి సర్టిఫికెట్ల తిప్పలు

**- టీకేఆర్ కళాశాలపై చర్యలకు డిమాండ్**
**- కర్ణావత్ గాంధీ నాయక్ టిటిసి రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్, బంజారా జన సమితి రాష్ట్ర అధ్యక్షులు.**



స్టేట్ బ్యూరో అక్టోబర్ 21 (నిజం న్యూస్)రాష్ట్ర ప్రభుత్వపు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులలో జరుగుతున్న జాప్యాన్ని సాకుగా చూపి, ఓ గిరిజన విద్యార్థి భవిష్యత్తును టీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం అంధకారంలోకి నెడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. బిటెక్ పూర్తిచేసిన మూడవత్ సంతోష్ అనే విద్యార్థికి ధ్రువపత్రాలు ఇవ్వకుండా నిలిపివేయడం వివాదాస్పదంగా మారింది. ఈ వ్యవహారంపై తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి జోక్యం చేసుకుని నోటీసులు జారీ చేసినా, ఆ కళాశాల యాజమాన్యం మొండికేసినట్లు తెలుస్తోంది.వివరాల్లోకి వెళితే, టీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగంలో బిటెక్ పూర్తిచేసిన మూడవత్ సంతోష్, తన ధ్రువపత్రాల కోసం కళాశాలను ఆశ్రయించాడు. అయితే, ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇంకా విడుదల కాలేదని, కావున పూర్తి ఫీజు చెల్లిస్తేనే ధ్రువపత్రాలు ఇస్తామని కళాశాల ఏవో (%ూూ%) స్పష్టం చేసినట్లు విద్యార్థి వాపోయాడు. 'దిక్కుతోచని స్థితిలో' పడిన సంతోష్, న్యాయం కోసం ఉన్నత విద్యామండలి తలుపు తట్టాడు. విద్యార్థి ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన విద్యామండలి, సదరు కళాశాలకు నోటీసులు పంపి, విద్యార్థి సర్టిఫికెట్లను తక్షణమే విడుదల చేయాలని ఆదేశించింది. అయినప్పటికీ, కళాశాల యాజమాన్యం పెడచెవిన పెట్టడం గమనార్హం.ఈ ఘటనపై టీపీసీసీ రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ మరియు బంజారా జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.గాంధీ నాయక్ తీవ్రంగా స్పందించారు. ఉన్నత విద్యామండలి ఆదేశాలను సైతం లెక్కచేయకుండా, విద్యార్థులను ఉన్నత చదువులకు, ఇతర ఉపాధి అవకాశాలకు దూరం చేస్తున్న టీకేఆర్ కళాశాల వైఖరినీ ఆయన విమర్శించారు. ప్రభుత్వం విడుతల వారీగా నిధులు ఇస్తున్నా, కళాశాలలు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం తగదని హితవు పలికారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి, సంతోష్‌కు తక్షణమే ధ్రువపత్రాలు అందజేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు తప్పవని వారు డిమాండ్ చేశారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



వేలేరు అక్టోబర్ 21(నిజం న్యూస్ )వేలేరు హన్మకొండ జిల్లా వేలేరు మండలం ఎర్రబెల్లి గ్రామములోని రేణ శ్రీనివాస్ క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. రేణ శ్రీకాంత్ నేను ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాను నా తండ్రి రేణ శ్రీనివాస్ ఎర్రబెల్లి గ్రామంలో కుటుంబ పోషణ నిమిత్తం రోజు కూలి చేసుకొని జీవనం కొనసాగించేవాడు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనలేక వ్యవసాయ బావి వద్ద క్రిమిసంహారక మందు తాగినాడు, తన బాబాయ్ అయిన మల్లయ్య రేణ శ్రీకాంత్ కు ఫోన్ చేసి మీ నాన్న పురుగుల మందు తాగడని సెల్ ఫోన్లో తెలుపగా బావి దగ్గర ఉన్న గ్రామస్తులు హుటా హుటిన గవర్నమెంట్ హుజురాబాద్ హాస్పిటల్ తరలించారు,కొడుకు శ్రీకాంత్ డాక్టర్ ను అడిగి తెలుసుకోగా అప్పటికే ప్రాణం పోయిందని చెప్పారు. వేలేరు మండలం ఎస్ఐ అజ్మీర సురేష్ రేణ శ్రీకాంత్ ను అతని తండ్రి శ్రీనివాస్ పూర్తి వివరాలు అడిగి తెలుసుకోగా తన కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు కారణమని చెప్పడం జరిగింది,ఈ కేసును ఎస్సై అజ్మీర సురేష్ కేసు నమోదు చేశారు.

# ఉమ్మడి జిల్లా డీసీసీలకు అధ్యక్షులుగా బీసీలనే నియమించాలి

**- బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ డిమాండ్**



జడ్చర్ల అక్టోబర్ 21, (నిజం చెపుతాం)ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బీసీలను నియమించాలని, అప్పుడే రాహుల్ గాంధీ సామాజిక న్యాయం పేరుతో దేశవ్యాప్తంగా రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరుగుతున్న దానికి ప్రతిఫలం దక్కినట్లు అవుతుందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు..ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వనపర్తి , నాగర్ కర్నూల్ జిల్లా మినహా మూడు జిల్లాలకు డిసిసి అధ్యక్షులుగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారు కనుక మరోసారి అభిప్రాయ సేకరణ అని, కార్యకర్తల అభిప్రాయాలు సేకరిస్తున్నామని, ఎవరైతే పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తారో వారిని డీసీసీ అధ్యక్షులుగా నియమిస్తామని పరిశీలకులు చెప్తూ ముందుకు వెళ్లడాన్ని గమనిస్తే మరోసారి బీసీలను అన్యాయానికి గురిచేసే పరిస్థితి కనిపిస్తుందన్నారు.ప్రస్తుతం ఉన్న అధ్యక్షుల్లో మహబూబ్ నగర్ నుంచి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, నాగర్ కర్నూల్ నుంచి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఇద్దరు ఎమ్మెల్యేలుగా ఉంటూ అధ్యక్ష బాధ్యతలలో కొనసాగుతూ ఉన్నారు వీరి స్థానాలలో చాలా ఏళ్లుగా పార్టీ కొరకు కష్టపడ్డ బీసీ నాయకులు చాలామంది ఉన్నారు కాబట్టి వారికి అవకాశం కల్పించి మిగతా మూడు జిల్లాలకు కూడా బీసీలను నియమించి కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థలతోపాటు విద్య, ఉద్యోగాలలో కల్పిస్తామని ఎన్నికల హామీ ఇచ్చి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కనీసం డిసిసి అధ్యక్ష బాధ్యతలు బీసీలకు కేటాయించి బీసీల నుంచి ఆగ్రహానికి గురి కాకుండా రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అయిన బీసీల అభిమానాన్ని చేరగోనే విధంగా ముందుకు వెళ్తే బాగుంటుందని శ్రీనివాస్ సాగర్ అన్నారు..ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 70 శాతం పైగా ఉన్న బీసీలను దృష్టిలో పెట్టుకొని ఐదు జిల్లాలకు డీసీసీ అధ్యక్షులుగా బీసీలనే నియమించాలి అని ఆయన కోరారు..

# విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కార్పెంటర్ అసోసియేషన్ నూతన మండల కమిటీ ఎన్నిక



తొర్రూరు టౌన్ అక్టోబర్ 21(నిజం చెప్పుతాం)విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కార్పెంటర్ అసోసియేషన్ నూతన మండల కమిటీ కార్పెంటర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు తంగళ్ళపెళ్లి పూర్ణాచారి మరియు గౌరవ అధ్యక్షులు అలుగోజు చంద్రశేఖరా చారిగారి ఆధ్వర్యంలో కమిటీని మంగళవారం ఎన్నిక జరిగినది. నూతన అధ్యక్షులుగా అబ్బనపురి పూర్ణాచారి, కార్యదర్శిగా కల్లూరి సతీష్, కోశాధికారిగా రాపాక సోమేశ్వర్ చారి, ఉపాధ్యక్షులుగా కట్టోజు విక్రమాచారి, మునిగంటి వినయ్ కుమార్, సహాయ కార్యదర్శిగా కందుకూరి భాస్కరాచారి, మల్లోజు వరప్రసాద్, ప్రచార కార్యదర్శిగా మునిగంటి నాగరాజు ఎన్నుకోవడం జరిగింది. నేటి నుంచి కమిటీ పూర్తి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. గౌరవ సలహాదారులు గా సల్వోజు దేవేంద్ర చారి, అబ్బనపురి సోమలింగాచారి, కాసోజుశ్రీనివాస చారి, పప్పోజు వెంకటాచారి, లను గౌరవంగా కమిటీ సభ్యులు నియమించుకోవడం జరిగింది.

# టీమిండియాకు ట్రోఫీ ఇవ్వని నఖ్వీ.. బీసీసీఐ గట్టి హెచ్చరిక

భారత జట్టు ఆసియా కప్ విజేతగా నిలిచి 20 రోజులు దాటినా, ట్రోఫీతో పాటు మెడల్స్ ఇంకా భారత జట్టుకు అందలేదు. దీనిపై బీసీసీఐ... ఏసీసీ చీఫ్, పాక్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మొహిసిన్ నఖ్వీకి గట్టి హెచ్చరిక జారీ చేసింది. ట్రోఫీని సరైన పద్ధతిలో వెంటనే అప్పగించాలని, లేని పక్షంలో ఐసీసీకి ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు బీసీసీఐ అధికారికంగా ఈ-మెయిల్ పంపింది. ఏసీసీ చీఫ్ నుంచి స్పందన కోసం ఎదురు చూస్తున్నట్లు ఆ మెయిల్‌లో పేర్కొంది.ఏసీసీ నుంచి స్పందన రాకపోతే, ఈ విషయాన్ని అధికారిక మెయిల్ ద్వారా ఐసీసీకి తెలియజేస్తామని బోర్డు కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా తెలిపారు. ఈ విషయంలో దశలవారీగా ముందుకు సాగుతున్నామని, ట్రోఫీని భారత్‌కు తీసుకువచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన చెప్పారు.ం

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పంట గిట్టుబాటు ధరకై 23న ధర్నా కు తరలండి.



తొర్రూరు అక్టోబర్ 21(నిజం చెప్పుతాం) రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ తో ఈనెల 23న మహబూబాబాద్ కలెక్టరేట్ ముందు ధర్నా జయప్రదం చేయాలని ఆ సంఘం తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు ఊడుగుల రాములు కోరారు. తొర్రూరులోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో నేడు ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న క్వింటాకు 3000,పత్తికి కి%శీ%టాకు 10000 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 23న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగు ధర్నా రైతాంగం పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. మొక్కజొన్నల కొనుగోలు మార్ఫెడ్ ద్వారా జరిపించి దళారీల బారిన పడకుండా రైతాంగాన్ని కాపాడాలని అన్నారు. తడిసిన పత్తి,ఇతర పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి కనీస మద్దతు ధరణి చెల్లించాలని డిమాండ్ చేశారు. గత యాసింగి వరి రైతులకు క్వింటాల్కు 500 బోనస్ తీస్తానన్న రాష్ట్ర ప్రభుత్వ హామీ నీటి మీద రాతలా మారిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి మొక్కజొన్నలపై దిగుమతి సు%శీ%ఖాన్ని 11/ శాతం తగ్గించటం వల్ల భారత రైతాంగం మరింత అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై రైతాంగం దేశ ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. అందులో భాగంగా ఈనెల 23న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరుగు నిరసన కార్యక్రమానికి రైతాంగంపెద్ద ఎత్తున హాజరు కావాలని రాములు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి జక్కల యాకయ్య ఉపాధ్యక్షులు గజ్జి యాకయ్య గద్దల వెంకటయ్య దొడ్డ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

**- ప్రజా ప్రతినిదులు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరి కాదు.**
**- సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న.**



తొర్రూరు అక్టోబర్ 21 (నిజం చెప్పుతాం)6 నెలలుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గోపాలగిరి రోడ్డులో నిర్మించిన ఇల్లు లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని చేస్తున్న పోరాటం ప్రజా ప్రతినిధులకు అధికారులకు కనిపించడం లేదా అని... పది రోజులుగా ఇల్లు లేని నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్లలో ఉంటున్నా కూడా స్థానిక ఎమ్మెల్యే అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం ఎంతవరకు సమంజసం అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న విమర్శించారు. మంగళవారం డబుల్ బెడ్ రూమ్ ల వద్ద సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజన్న మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకుండా రెండు సంవత్సరాలు కాలయాపన చేసిందని ఆ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకు వస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇండ్లను పంపిణీ చేయకుండా కాలయాపన చేయడం సరికాదని అన్నారు. ఆ ప్రభుత్వం చేసిన పని ప్రస్తుత ప్రభుత్వం చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయి నాలుగు సంవత్సరాలు అవుతుందని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని గత ప్రభుత్వమే నిరంకుశ ప్రభుత్వమని గద్దె దించితే ప్రస్తుత ప్రభుత్వం కూడా వాళ్లకన్నా మేమేం తీసిపోలేదని దొందు దొందే అన్న రీతిలో ప్రస్తుత ప్రభుత్వ తీరు ఉందని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి ఇల్లు లేని నిరుపేదలు గృహప్రవేశాలు చేసుకొని ఇండ్లలో ఉంటున్న వారికి వెంటనే పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. లేనియెడల శాంతియుతంగా చేస్తున్న పోరాటాన్ని అన్ని ప్రజా సంఘాలను కుల సంఘాలను ఐక్యం చేసి ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కమిటీ సభ్యులు మర్క సాంబయ్య డొనుక దర్గయ్య, పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, నాయకులు తిమ్మిడి రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి అమీర్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ శోభ, వరలక్ష్మి, శమీన, అమీన, అరుణ, భవాని, శ్రీలత, ధర్మన్న, అఖిల్, రేణుక, నాగమణి, మంజుల, రాధ, వసంత, కరుణ ప్రజా గాయకుడు గిద్దె రామ నరసయ్య, ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులు వినీత, మల్లయ్య, సాయిలు, సతీష్, రెడ్డబోయిన నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్బంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి




జడ్చర్ల అక్టోబర్ 21, (నిజం చెప్పుతాం)కనిపించే మూడు సింహాలు నీతికి న్యాయానికి ధర్మానికి సంకేతాలైతే.. కనిపించని నాలుగో సింహమేరా పోలీస్"... ఇది ఓ సినిమాలో హీరో చెప్పే డైలాగ్. కొందరి పోలీసులను చూస్తే ఇది నిజమే అనిపిస్తుంది. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తుంటారు. ప్రపంచమంతా నిద్రపోతున్నా ప్రజల భద్రత కోసం తాను మాత్రమే మేల్కొని డ్యూటీ చేసేది ఒక్క పోలీసు మాత్రమే. కుటుంబాన్ని, పండగలు పబ్బాలను సైతం త్యజించి... ప్రజల కోసం పనిచేసే రక్షక భటుల సేవలు అనిర్వచనీయం. ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వస్తదని తెలిసినా వెనకడుగు వేయని ధీరులు. అసలు పోలీసులు లేని వ్యవస్థను ఊహించలేం.ప్రజల రక్షణ కోసం 24 గంటలు పనిచేస్తూ విధి నిర్వహణలో అమరులైన పోలీస్ వీరులను స్మరించుకుంటూ వారికి ఇవే మా వందనాలు అని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలియజేశారు

# విద్యుత్ ఇన్సూరెన్స్ 5 లక్షల చెక్కును అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

పాలేరు, పెరిక సింగారం. అక్టోబర్ 21 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామంలో గత కొన్ని సంవత్సరాల క్రితం దేవల కొండలరావు అను వ్యక్తి విద్యుత్ షాక్ తో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని స్థానిక మాజీ ఎంపీపీ శ్రీ జూకూరి గోపాల్ రావు సంబంధిత విద్యుత్ అధికారుల మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి ఇన్సూరెన్స్ ఐదు లక్షల చెక్కును మంజూరు చేయించడం జరిగింది. మరణించిన కొండలరావు భార్య అయిన దేవల దుర్గకు ప్రభుత్వం ద్వారా మంజూరైన విద్యుత్ ఇన్సూరెన్స్ చెక్కును తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును కూసుమంచి క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి.ఈ. నాగేశ్వరరావు, ఏడిఏ కోకియా నాయక్, కూసుమంచి మండల మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మండల నాయకులు చాట్ల పరుశురాం, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కందునూరి ఏడుకొండలు, కందునూరి లక్ష్మీనారాయణ, ఏర్ల నరేష్, దేవల వెంకటస్వామి, వీరబాబు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రెస్ క్లబ్ కార్యదర్శి జన్మదిన వేడుకలు

భద్రాచలం అక్టోబర్ 21(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం న్యూ బి సి ఏం ప్రెస్ క్లబ్ అండ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి భూక్యా సాయి కౌశిక్ జన్మదిన వేడుకలు ప్రెస్ క్లబ్ సభ్యుల సమక్షంలో స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయం లోఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్కార్యాలయం లో సాయి కౌశిక్కేక్ కట్ చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రవికుమార్ సాయి కౌశిక్ నీ శాలువాతో సత్కరించారు. ప్రెస్ క్లబ్ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




# పలు అభివృద్ధి పనుల కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

పాలేరు, నేలపట్ల. అక్టోబర్ 21 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, మరియు ప్రారంభోత్సవముల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంగళవారం కూసుమంచి మండలం నేలపట్ల బిటి రోడ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ధర్మాతండా బిటి రోడ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం క్యాంపు కార్యాలయం నందు వివిధ శాఖల అధికారులతో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వాటి పురోగతిపై మరియు ఇంకా చేయవలసిన పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.





# వ్యవసాయ యాంత్రీకరణ కొరకు దరఖాస్తు సమర్పించాలి.

**- మండల వ్యవసాయ అధికారి.**

పాలేరు, నేలకొండపల్లి. అక్టోబర్ 21 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంనేలకొండపల్లి మండలంలోని రైతులందరికీ తెలియజేయునది ఏమనగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద నేలకొండపల్లి మండలానికి గాను మాన్యువల్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్స్, పవర్ స్ప్రేయర్స్, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్ మరియు పవర్ వీడర్ సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయి. ఈ నెల 21 నుండి 24 వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుంది.కావున ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అప్లికేషన్లు సమర్పించగలరు. చిన్న, సన్నకారు ,ఎస్సీ, ఎస్టీ మరియు మహిళ రైతులకు 50% సబ్సిడీ, పెద్ద రైతులకు 40% సబ్సిడీ మీద ఇవ్వబడును. కావున ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారం తో పాటు

1) ఆధార్ కార్డు జిరాక్స్
2) పట్టాదారు పాస్ బుక్కు జిరాక్స్
3) రైతు యొక్క పాస్ పోర్ట్ ఫోటోలు(2) లతో సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి గారిని సంప్రదించగలరు.

మండల వ్యవసాయ అధికారి,
నేలకొండపల్లి మండలం.

# సమాజ సంరక్షకులు పోలీసులు...

**- ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని ఉండే ఒకే ఒక్కడు పోలీస్.**
**- ప్రపంచమంతా నిద్రలో ఉంటే వీరు శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు.**
**- ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం**
**- జీవించి, మరణించిన పోలీసు అమరవీరులు ఎందరో.**
**- ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపిం చడం మనందరి బాధ్యత.**



పాలేరు, అక్టోబర్ 21 (నిజం చెపుతాం న్యూస్)పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి,నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం.అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల దినం. గతంలో ప్రపంచాన్ని అంతా అతలాకుతలం చేసిన కరోనా గత్తర కాలంలో పోలీసుల సేవలు మరువలేం. మన కాళ్లు బయటకు రాకుండా నిత్యం శ్రమిస్తూ అనేక మంది ఆ మహమ్మారి కరోనా కాటుకు బలైనారు. పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం.అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుం టారు. ప్రతి ఒక్కరూ ప్రతీ అవసరానికీ సాయం కోరేది పోలీసులనే. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు.శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. నిద్రాహారాలు మాని డ్యూటీలు చేసే పోలీసులంటే అటు అధికారులకు, ఇటు సమాజానికి చిన్నచూపే.సమయపాలన లేని విధులు, పై అధికారులతో తిట్లు, జనంతో ఛీత్కారాలు, ఇలా ఎన్నోసమస్యలను ఎదుర్కొంటున్నారు. అనేక సమస్యలు, ఒత్తిడులు ఎన్ని ఎదురైనా సమాజమనే కుటుంబాన్ని రక్షించడానికి నిరంతరం సూర్యునిలా కృషి చేస్తున్న పోలీసులకు కృతజ్ఞతలు. వారిని గౌరవించడం మనందరి బాధ్యత.

# ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆర్థిక సాయం అందజేయ కార్యక్రమం.

పాలేరు, అక్టోబర్ 21 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులకు తెలియజేయునది ఏమనగా?సెప్టెంబర్ 11 తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు మరణించిన వ్యక్తుల కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఒక్కో కుటుంబానికి రూ. 10వేల రూపాయాలను అందించే కార్యక్రమం 22-10-2025న బుధవారం రోజున ఉదయం 09.30గంటల నుంచి ప్రారంభమవుతుంది. కావున మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా కోరుతున్నాం.గమనిక : గ్రామాల వారీగా పంపిణీ చేసే వివరాలు:-

1). మునిగేపల్లి ఉదయం 9:30 2). అగ్రహారం ం10:00
3).నేలపట్లు10:30
4). గట్టుసింగారంు11:00
5). రాజుపేటు11:30
6). ఈశ్వర మాదారంు మధ్యాహ్నం12:00
7). నాయకన్ గూడెంు12:30
8). పాలేరు ం1:00
9). కూసుమంచి ం1:30
10). గంగబండ తండాు2:00
11). జిల్లచెరువు2:30
12). కేశవపురంు3:00
13). ధర్మ తండాు3:30
14). చేగొమ్మ ం సాయంత్రం 4:00
15). ముత్యాల గూడెం ం4:30
16). పోచారంు5:00
17). బోడియ తండాు5:30
18). గైగోలపల్లి ం6:00
19). లాల్ సింగ్ తండా-6:30

# కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చెప్పేదాకా తెలియని బిసి రిజర్వేషన్ వ్యవహారం

**- బిసి సెక్యులర్ మేధావులు తెలుసుకొనవలసిన పచ్చి నిజం రాయల చంద్రరావు**



అక్టోబర్ 21 నిజం చెపుతాం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెంఇదీ100% బిసి రిజర్వేషన్ కాదు ముస్లిమ్ రిజర్వేషన్
అని కేంద్రమంత్రి అమిత్ షా బల్ల గుద్ది వివరించేదాకా ఎవరికి తెలియలేదుఇది పక్కా ప్రణాళికతో ఓట్ బ్యాంక్ రాజకీయల ఎజెండా తో బిసి ల ముసుగులో ముస్లిం లకు ఇచ్చే రిజర్వేషన్లుఆల్రెడీ,తెలంగాణలో 2004 నుండి ముస్లింలు బీసీ రిజర్వేషన్ తో ఏఐఐఎంఎస్ వైద్య కాలేజీలల్లో ప్రెవేశం పొందడాన్ని అమిత్ షా దృష్టికి వచ్చిందిముస్లిం వారికీ ఉర్దూ మీడియమ్ మాత్రమే ఏఐఐఎంఎస్ లో ప్రవేశాలు ఎలా వైద్యంలో ఉర్దూ ప్రవేశ పెట్టేలా వ్యూహం తీసుకవచ్చారుతెలంగాణ నుండి ఇక 2040 నాటికీ బోధకులు వారే నిపుణులు వారే బిసిలకు ఆల్రెడీ 27% రిజర్వేషన్ ఉందిఇప్పుడు ఇచ్చేది/తెచ్చేది మాత్రం 5%.బిసిలకు 42% అని చెప్పే దీని నుండేముస్లింలకు ఇచ్చేది 10%ఇప్పటికే మైనారిటీ రిజర్వేషన్ 4% ఆల్రెడీ ఉంది ఇప్పుడు ఈ 10% కలిపితే ఆది నేరుగా 14% కు చేరిపోతుంది.దేశవ్యాప్తంగా ఉగ్రవాద సంబంధాలల్లో ఉన్న వారు కూడ ఖాన్ల వారసత్వం కొనసాగింపుగా వస్తున్నారు ఇదే ఇపుడు బీసీలకు కాంగ్రెస్ శాసనంగా మారబోతున్నదికాంగ్రెస్ దేశంలో ఉన్నన్ని రోజులు హిందువులకి ఒక్కోటి దూరం అవుతూనే ఉంటాయి ఇది తెలుసుకున్న బీసీ బిడ్డల ఆవేదన.

# పారిశుద్ధ్య మహిళ కార్మికులకు వస్త్రాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే

భద్రాచలం అక్టోబర్ 21(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం, రామాలయం టెంపుల్ దగ్గర చిన్న జీయర్ స్వామి మఠంలో జరిగినటువంటి శ్రీత్రిదండి చిన్న జీయర్ స్వామి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.మాట్లాడుతూ చిన్న జీయఆర్ స్వామి మఠం, లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం, వికాసా తరంగాని వారుభద్రాచలం నియోజకవర్గంలో చేస్తున్న అనేక రకాల సేవలను కొనియాడారు.పంచాయతీ కార్యాలయంలో పనిచేసే 80 మంది మహిళ కార్మికులకు వస్త్రాలను చిన్న జీయర్ స్వామివారి పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో శ్రీనివాసరావు,జీయర్ మఠం అధ్యక్షులు వెంకటాచార్య, భద్రాద్రి



ఆలయ వేద పండితులుమురళీకృష్ణమాచార్యులు,పట్టణ ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్, సూర్యనారాయణ, హరిచంద్ర నాయక్, రాము తదితరులు పాల్గొన్నారు

# బీజేవైఎం నిర్మల్ జిల్లా కార్యదర్శిగా ముడుగు ప్రవీణ్

జన్నారం,అక్టోబర్ 21,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండల కేంద్రానికి చెందిన ముడుగు ప్రవీణ్ బీజేవైఎం నిర్మల్ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు.మంగళవారం బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఆదేశాలు జారీ చేశారు.ఇప్పటివరకు ప్రవీణ్ బీజేవైఎం మండల అధ్యక్షుడిగా ఉ న్నారు.పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఆయనని బీజేవైఎం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రితేష్ రాథోడ్ నియమించారు.ప్రవీణ్ మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని,ఆయన తెలిపారు.నన్ను కార్యదర్శిగా నియమించిన రితేష్ రాథోడ్ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.



# అనారోగ్యంతో ఉన్న స్నేహితుడికి ఆర్థిక సహాయం అందజేసిన చిన్ననాటి స్నేహితులు

జన్నారం,అక్టోబర్ 21,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన సోన్నాయిల మహేష్ కి గత కొన్ని రోజుల నుండి అరోగ్యం బాలేదు.విషయం తెలుసుకున్న పదవ తరగతి విద్యార్థులు అనారోగ్యంతో ఉన్న స్నేహితుడి ఇంటి వద్దకు సోమవారం వెళ్లారు. స్నేహితుడికి బ్రెయిన్ ఆపరేషన్ అవటం వలన ఆసుపత్రిలో దాదాపు 12 లక్షల రూపాయలు ఖర్చు అయినప్పటికీ ఆరోగ్యం కుదుటపడలేదు.2006 లో కిష్టాపూర్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి స్నేహితులు ఆర్థిక సహాయంగా సోన్నాయిల మహేష్ కుటుంబ సభ్యులకు 27వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మదిరే సురేందర్,పవన్,ఎర్ర



సంపత్,సతీష్,శశి కుమార్, శ్రవణ్,సతీష్,నరేష్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై పంట కుప్పలు ప్రమాదానికి అవకాశాలు

లోకేశ్వరం, అక్టోబర్ 21 (నిజం చెపుతాం పంటలు కోతకొచ్చిన సమయం రైతులు ఆ పంటలను రోడ్డుపై ఆరాబేడుతున్నారు.రాత్రి సమయంలో ఎదురుగా వచ్చే వాహనాల లైట్ల వెలుతురులకు పంట కుప్పలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. పంట కుప్పలపై రైతులు నలుపు రంగు పారీలు (తార్పాలిన్) కప్పటం వలన కుప్పలు ఉన్న



సంగతి వాహనాల దారులకు కనిపించడం లేదు దీనివలన రోడ్డు ప్రమాదాలకు నిండు ప్రాణాలు బలైపోతున్నాయి. ఇదే ఘటన నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. ఆదివారం పాడిద వినోద్ తన భార్య లత మరియు అతని పిల్లలతో కలిసి లోకేశ్వరం నుండి పిప్రి కి వెళు న్న సమయంలో మోడం ఎక్స్ రోడ్ దగ్గర నగర్ తాండ గ్రామానికి చెందిన రాథోడ్ సుభాష్ రోడ్డుకు అడ్డంగా మొక్కజొన్న కుప్ప వెయ్యడం వల్ల ప్రమాదం జరిగింది. వినోద్ కు అట్టి మొక్కజొన్న పంట కనబడక ఆ కుప్పకు గుద్దుకొని పడిపోవడం వల్ల అతనికి కాలుకు బలమైన గాయమైంది .మంగళవారం వినోద్ యొక్క భార్య లత దరఖాస్తు ఇవ్వగా అట్టి మక్క పంటను రోడ్డుకు అడ్డంగా వేసిన రాథోడ్ సుభాష్ పై కేసు నమోదు చేయడం జరిగిందని లోకేశ్వరం ఎస్సై అశోక్ తెలిపారు. ఇప్పటికైనా రైతులు ఆలోచించి రోడ్డుపై పంటకుప్పలను ఆరబెట్టకూడదని అన్నారు.

# ఆర్జీయూకేటీ బాసర ట్రిపుల్ఈ విద్యార్థుల విద్యుత్ సబ్‌స్టేషన్ సందర్శన






అక్టోబర్ 21 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ఆర్జీయూకేటీ బాసర ట్రిపుల్ఈ విభాగం విద్యార్థులు క్యాంపస్‌లోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్, ఓఎస్డీ ప్రొఫెసర్ ఇ. మురళీ దర్శన్ మార్గదర్శకత్వంలో, అసోసియేట్ డీన్ ఆఫ్ ఇంజినీరింగ్ డాక్టర్ కే. మహేష్, అసోసియేట్ డీన్ ఇంజినీరింగ్ అండ్ ప్లానింగ్ శేఖర్ శీలం పర్యవేక్షణలో జరిగింది.ఈ సందర్శన ద్వారా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ట్రిపుల్ఈ) మూడవ సంవత్సరం విద్యార్థులు విద్యుత్ వ్యవస్థలు మరియు సబ్‌స్టేషన్ కార్యకలాపాలపై ఆచరణాత్మక అవగాహన పొందారు. సుమారు 180 మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు.డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ భుక్య భావ్‌సింగ్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులకు సబ్‌స్టేషన్ పనితీరుపై సాంకేతిక వివరాలు అందించారు. విద్యార్థులు నిపుణులతో ముచ్చటిస్తూ, విద్యుత్ వ్యవస్థల నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు, పరిష్కారాలపై విలువైన జ్ఞానం సంపాదించారు.విద్యార్థుల భద్రత, అభ్యాసాన్ని దృష్టిలో ఉంచుకొని అధ్యాపకుల పర్యవేక్షణలో సందర్శన నిర్వహించబడింది. సైద్ధాంతిక విద్యను ఆచరణాత్మక జ్ఞానంతో మేళవించే ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులను భవిష్యత్ సాంకేతిక సవాళ్లకు సిద్ధం చేస్తాయని డాక్టర్ భావ్‌సింగ్ తెలిపారు.

# ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ అక్టోబర్ 21( నిజం న్యూస్, ప్రతినిధి ): ఈ రోజు సోనాల మండలం లోని సంపత్ నాయక్ తండా గ్రామం యందు ఉన్న జగదంబ దేవి ఆలయ నిర్మాణం కోసం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.అట్టి డబ్బులను బి ఆర్ ఎస్ నాయకుడు జాదవ్ బాబు లాల్ చేతుల మీదుగా రాము మహరాజ్ కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో గ్రామపెద్దలు మరియు బి ఆర్ ఎస్ నాయకులు. మాజీ సర్పంచ్ , రాథోడ్ భీంరావ్, సుదర్శన్ నాయక్, రాథోడ్ ఉత్తమ్, రాథోడ్ ఫుల్సింగ్, నానక్ సింగ్, జాదవ్ అరవింద్,జాదవ్ కృష్ణా, రాథోడ్ పరశురాం,పాల్గొనారు.



# సారే కావాలి... కెసిఆర్ రే మళ్ళీ రావాలి





**- గిరిపుత్రుల మదిలో మాట**
**- కాంగ్రెస్ ప్రభుత్వం దండారి చెక్కులు ఇవ్వకపోవడం సిగ్గుచేటు..**
**- గిరిజన గ్రామాల్లో ఆత్మీయ సన్మానం..**
**- మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 21 (నిజం చెపుతాం) మంగళవారం దండారి ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా వజ్జర్ మహాదూగూడ, జైతుగూడ, టివిటి గ్రామంలో ఆదివాసుల ఆహ్వానం మేరకు మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ గ్రామాన్ని సందర్శించి ఆదివాసి గుస్సాడీలాతో కలిసి సాంప్రదాయ నృత్యాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీల శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆదివాసులకు దండారికి10 వేలు చొప్పున చెక్కులు అందించేవారాని కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇప్పటికి చెక్కులు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఆదివాసులు మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సమయానికి రైతు భరోసా దండారి చెక్కులు ఇచ్చేవారని అప్పుడు ఆదివాసులు సంతోషంగా ఉండేవారని ఇప్పుడు పూర్తి విరుధంగ ఉందని ఆదివాసులు పలువురు వపోయారు. ఈ కార్యక్రమంలో బోథ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి,బిఆర్ఎస్ యువ నాయకులు ఇర్ల అభిలాష్, యల్ల సుధీర్ రెడ్డి, బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ భీంరావు పాటిల్,మాజీ సర్పంచులు భగవాన్ దాస్ కిషన్ , చిన్నయ్య, ప్రదీప్, సంజీవ్ రెడ్డి,సంతోష్ ఈశ్వర్, శుభమ్ తుల అభిలాష్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు ఉత్తమ బోధన చక్కని సౌకర్యాలు కల్పించాలి






అక్టోబర్ 21 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ఈరోజు జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న లక్ష్మణ్ చందా మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు.
ఈ సందర్భంగా ఆయన తరగతి గదులను, పరిసరాలను, వంటగదులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది.
మొదటగా పదవ తరగతి విద్యార్థినులతో మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా అభ్యాసాలు గావించి, విషయాలను అవగాహన చేసుకుని, ఇప్పటినుండి ప్రణాళిక ప్రకారం పదోతరగతి పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు.
కఠినమైన అంశాలను ఉపాధ్యాయినుల ద్వారా నివృత్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. ఎక్కువగా స్లిప్ పరీక్షలు రాసి నేర్చుకున్న దాన్ని మదింపు చేసుకోవాలన్నారు.
తదుపరి వంటగది పరిసరాలను పరిశీలించి సరుకులు, వాటి నాణ్యత, తయారీ తేదీ, గడువు తేదీ మొదలైనవి పరిశీలించారు. జాగ్రత్తగా పరిశీలించి, తాజా సరుకులను, నాణ్యమైన వాటిని ఉపయోగించాలని, గడువు ముగిసిన వాటిని అస్సలు ఉపయోగించారదని ప్రత్యేక అధికారిణికి సూచించారు.
తదుపరి విద్యాలయ పరిసరాలను పరిశీలించి, టాయిలెట్స్, స్నానాల గదులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తూ, ఉండాలని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.
అనంతరం విద్యార్థులకు భోజనం వడ్డించే విధానాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు భోజన నాణ్యతను పరిశీలించారు.తదుపరి ప్రత్యేక అధికారిణి ఉపాధ్యాయులతో సమావేశమై, విద్యార్థులను ఎప్పుడూ జాగ్రత్తగా గమనించాలని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, వారికి విషయాలను అవగాహన పరుస్తూ, వారి సందేహాలను నివృత్తి చేయాలని, విద్యార్థులకు క్రమశిక్షణను అలవర్చి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, బాల శక్తి కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించాలని, ఆరోగ్య కార్డులు పూర్తి చేయాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల సమన్వయ అధికారిణి నవీన జ్యోతి, సహాయ అధికారిణి రమాదేవి, ప్రత్యేక అధికారిణి నవిత, ఉపాధ్యాయినులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

**- ప్రజలకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపు.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 21 (నిజం చెపుతాం)తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వే లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన “తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేశారని పేర్కొన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 “ సిటిజన్ సర్వేను చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో



ముగుస్తుందని తెలిపారు. డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు తెలంగాణ గవర్నమెంట్ ఇన్ తెలంగాణ రైజింగ్ అనే వెబ్ సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను పొందుపరచాలని అన్నారు. శక్తివంతమైన తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# అంగరంగా వైభవంగా దండారి ఉత్సవాలు!

జన్నారం,అక్టోబర్ 21,(నిజం చెపుతాం ప్రతినిధి)జన్నారం మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలోని కొలాం గూడలో గుస్సాడి నృత్యాలు కట్టుకున్నాయి.కంచన్పల్లి,మూలగూడ నుంచి దండారి కొత్తపేట గ్రామానికి చేరుకుని ఉత్సవాన్ని అందరూ కలిసి ఆటపాటలతో జరుపుకున్నారు.దీపావళి సందర్భంగా తెలంగాణలోని ఆదిలాబాద్ ప్రాంతంలో ఉండే రాజ్‌గోండ్ తెగకు చెందిన ప్రజలు జరుపుకునే ప్రత్యేకమైన పండుగే గుస్సాడి.ఇది కేవలం పండుగ మాత్రమే కాకుండా,వారి సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబించే ఒక జానపద నృత్య రూపం కూడా.గుస్సాడి సంప్రదాయంలోని ముఖ్య అంశాలు గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.దండారి ఉత్సవం: గుస్సాడి నృత్యాన్ని దీపావళికి ముందు ప్రారంభమయ్యే దండారి పండుగలో ప్రదర్శిస్తారు.ఇది సుమారు వారం నుంచి పది రోజుల వరకు జరుగుతుంది.గుస్సాడి బృందాలు:ఈ నృత్యం చేసేవారిని గుస్సాడి బృందాలు లేదా దండారి బృందాలు అని పిలుస్తారు.ఒక్కో బృందంలో 40 మందికి పైగా సభ్యులు ఉంటారు.విశిష్ట వేషధారణ:గుస్సాడి నృత్యకారులు రంగురంగుల





వస్త్రాలు ధరిస్తారు.నెమలి ఈకలతో చేసిన తలపాగా,జింక కొమ్ములు,కృత్రిమ గడ్డాలు,మీసాలు,మేక చర్మం,గంటలు ధరించి విలక్షణమైన రూపంలో కనిపిస్తారు.సమూహ నృత్యం:వీరు తమ గ్రామాల నుండి ఇతర గ్రామాలకు బృందాలుగా వెళ్లి నృత్య ప్రదర్శనలు ఇస్తారు.ఈ నృత్యం ద్వారా వారు మంచి జరిమానా,సామాజిక ఐక్యత వంటి విషయాలను ప్రదర్శిస్తారు.వాయిద్యాలు:డప్పు,తుడుము,డోలు వంటి సంప్రదాయ వాయిద్యాలను లయబద్ధంగా వాయిస్తూ నృత్యం చేస్తారు.వధువుల ఎంపిక:ఈ పండుగ యువతీ యువకులకు ఒకరినొకరు కలుసుకునేందుకు,పెళ్ళి సంబంధాలు కుదుర్చుకునేందుకు వేదికగా కూడా ఉపయోగపడుతుంది.దీనిని ఒక పవిత్రమైన సంప్రదాయంగా భావిస్తారు.గౌరవం:ప్రదర్శన తర్వాత,గుస్సాడి కళాకారుల పాదాలను కడగడం ద్వారా వారికి గౌరవం తెలియజేస్తారు.పద్మశ్రీ పురస్కారం:గుస్సాడి నృత్యానికి ప్రాచుర్యం కల్పించినందుకు గాను కనకరాజుకు 2021లో పద్మశ్రీ పురస్కారం లభించింది.దీపావళి గుస్సాడి అనేది ఆదివాసీల ఆచార వ్యవహారాలు,సామాజిక సంబంధాలు,మరియు కళాత్మకతను ప్రతిబింబించే ఒక ముఖ్యమైన ఉత్సవం.

# ప్రముఖ దళిత ప్రజా కవి గంగారాం కూరమే కన్నుమూత



నేరడిగొండ అక్టోబర్ 21(నిజం న్యూస్, ప్రతినిధి):జి ఆర్ కుర్మే బోత్ మండలం కరత్వాడ గ్రామంలో 1947 సంవత్సరంలో జన్మించారు.రెవెన్యూ శాఖలో సర్వేయర్ గా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాల్లో పనిచేసి ప్రవృత్తిగా సాహితీ ప్రస్థానాన్ని కొనసాగించారు. వారు రచించిన పునాదిరాయి,. దమ్మ పతం,. ముద్దుగుమ్మ,. శిలాఫలకం,. ఆనవాళ్లు తదితర వచన కవిత్వ సంపుటాలు రచించి తెలంగాణ సాహిత్యంలో ఆదిలాబాద్ జిల్లా నుంచి తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకున్నారు.. వారికి రాష్ట్రస్థాయిలో అంబేద్కర్ ,. ఫెలోషిప్ దళిత సాహిత్య రత్న అవార్డులతో పాటు ఇంకెన్నో అవార్డులు అందుకున్నారు వారు రచించిన పునాదిరాయి కవితా సంకలనం కన్నడ భాషలోకి అనువదించబడింది. వారి దళిత కవిత్వం ఇంగ్లీషులోకి కూడా అనువదించబడింది. వారు ఈరోజు పరమపదించారు. వారి పార్థివ దేహాన్ని నేరడిగొండలో వారి నివాసంలో తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఉదారి నారాయణ గారు వారితోపాటు ఏం పెళ్లి లక్ష్మీనారాయణ,బొల్లారం బాబన్న,త్రివేణి మేడం,రవికాంత్ జాదవ్,. కుమారి గ్రామ తెలుగు రచయిత గడ్డం భీమ్ రెడ్డి,. అల్లూరి భూమన్న,అలాగే నిర్మల్ నుంచి డాక్టర్ చక్రధర్ పిల్లల వైదనిపుణులు, డాక్టర్ దామెర రాములు, డాక్టర్లు తుమ్మల దేవ్ రావు వేణుగోపాల్ తదితర కవులు రచయితలు పాల్గొని తీవ్ర సంతాపాన్ని తెలియపరిచారు.వారి మృతి నేరడిగొండ మండలాని కె కాదు సాహితీ లోకానికి కూడా తీరనిలోటని పేర్కొన్నారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు.వారి అంత్యక్రియలు నేరడిగొండలో నిర్వహించారు.అంత్యక్రియల్లో పలువురు కవులు కళాకారులు రాజకీయ నాయకులు మండల వాసులు పాల్గొన్నారు.వారికి తమ సంతాపాన్ని ప్రకటించారు..

# పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే కార్యక్రమం



అక్టోబర్ 21 సూర్యాపేట (నిజం చెపుతాం)సమాజంలో రోజురోజుకీ పోలీసు బాధ్యత పెరుగుతున్నది - జిల్లా కలక్టర్.నేటి ప్రశాంత సమాజం పోలీసు త్యాగఫలం - జిల్లా ఎస్పి.- పోలీసు త్యాగాలు చిరస్మరణీయం.- వారి త్యాగాలకు ఘనమైన శ్రద్ధాంజలి, నివాళు లు ఘటించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఎస్పీ నరసింహ.- సూర్యాపేట జిల్లా పోలీస్ అమరవీరుల కుటుంబాలకు 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టా అందజేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీసు అమరవీరులకు ఘనమైన నివాళి ఘటిస్తూ వారి స్మృతిలో పరేడ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఐఏఎస్ హాజరై జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి పోలీసు అమరవీరులకు పుష్ప గుచ్చాలతో శ్రద్ధాంజలి ఘటించారు. పోలీసు సిబ్బంది, అధికారులు తమ స్మృతి పరేడ్తో నివాళులు అర్పించారు, పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వారి సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ తెలిపారు, 2015 సం. ఏప్రిల్ ఒకటవ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రం కొత్త బస్టాండ్ వద్ద ఉగ్రవాదుల దాడిలో అమరులైన కానిస్టేబుల్ లింగయ్య మరియు హొంగార్డు మహేశ్వర్ కుటుంబాలకు 200 గజాల చొప్పున ఇంటి స్థలాన్ని కేటాయించి వారికి పట్టా అందించారు. జిల్లాలో అమరులైన హెడ్ కానిస్టేబుల్ బడే సాహెబ్, కానిస్టేబుల్ లింగయ్య హొంగార్డు మహేశ్వర్ ల పిల్లలకు చదువుల ఖర్చులకు గాను జిల్లా కలెక్టర్ నిధుల నుండి ఆర్థిక సహాయం అందించారు. పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు హాజరై తమ కన్నీళ్లతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గత సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా శాంతిభద్రతల రక్షణ ప్రజల రక్షణలో విధులు నిర్వర్తిస్తూ అసాంఘిక శక్తుల చేతుల్లో అమరులైన 191 మంది పోలీసు జవాన్లను స్మరించడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి రోజూ రోజుకు సమాజంలో పోలీసు బాధ్యత పెరుగుతుంది, బాధ్యతలకు అనుగుణంగా పోలీసు సిబ్బంది కూడా అన్ని పరిస్థితులకు ఎదురు నిలుస్తూ జిల్లాలో పోలీసు సిబ్బంది బాధ్యతగా విధులను నిర్వర్తిస్తున్నారన్నారు, దేశంలో రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా జీవించాలి అంటే పోలీసు సిబ్బంది త్యాగాలు చేయక తప్పదు, పోలీసు విధులకు సహకరిస్తూ వారి కుటుంబాలు కూడా త్యాగాలు చేస్తున్నాయి అన్నారు, అమరులైన పోలీసుల కు అందరికీ ఘనంగా శ్రద్ధాంజలి తెలుపుతున్నాను. పోలీసుల అమరవీరుల త్యాగాలు చీరస్మరణీయం అన్నారు. పోలీస్ సిబ్బంది ప్యాషన్ తో పనిచేస్తున్నారని ప్రజలకు ఎల్లప్పుడూ రక్షణ కల్పించడంలో అహర్నిశలు కృషి చేస్తున్నారుఈ కార్యక్రమం నందు జిల్లా అధనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, డి.ఎస్.పి ప్రసన్నకుమార్, డిఎస్పి నర్సింహ చారి, డిఎస్పి రవి, ఏవో మంజు భార్గవి, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, సిఐలు శివశంకర్, రాజశేఖర్, నాగేశ్వరరావు, నరసింహారావు, వెంకటయ్య, రామకృష్ణా రెడ్డి, ప్రతాప్, అర్ఎస్సైలు ఎం.అశోక్, కె అశోక్, సురేష్, సాయిరాం, రాజశేఖర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# దేశంలోని బహుజనులు ఏకం కావాలి

**- బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



పాలక వీడు అక్టోబర్ 21 నిజం చెపుతా%శీ% న్యూస్దేశంలోని బహుజనులు ఏకం అయిననాడే మన హక్కులు సాధించుకోగలుగుతామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అభిప్రాయపడ్డారు. మంగళవారం నాడు ఆయన పాలకవీడు మండల కేంద్రంలో బీసీ ముఖ్యులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... ఈనెల 18వ తేదీన జరిగిన తెలంగాణ రాష్ట్ర బంద్ ను ఒకసారి పరిశీలిస్తే అవకాశవాదులు చరిత్రహీనులు కూడా బందులో పాల్గొన్నారని ఎవరైతే బీసీలకు ద్రోహం చేశారో వారే బంద్ కు మద్దతు ఇచ్చి ముందు వరుసలో నిలబడ్డారని, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చకుండా అడ్డుకుని బీసీలకు ద్రోహం చేసింది ఎవరు మోసం చేసింది చేశారు అనేది చిన్న పిల్లవాడి ని అడిగినా చెబుతారని బీసీలు మరింత ఐక్యత సాధించి ఉద్యమాన్ని ముందుకు నడిపితేనే విజయం సాధిస్తామని దేశంలో మెజారిటీ కులస్తులమైన, మెజారిటీ ప్రజలమైన మనం ఉత్పత్తి కులాల శ్రవజీవులమని బీసీలు లేనిదే దేశం లేదని, ఓసీ లు మనువాదులు అని మతోన్మాదులని వారంతా ఏకమై మనలను మోసం చేస్తున్నారని మన శ్రమ ను దోచుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు హిందూ హిందూ అంటూ మన మెజారిటీ బీసీలను మోసం చేస్తున్నారని ఈ కుట్రలను బీసీలు తెలుసుకోవాలని బీసీలను మోసం చేయడానికి బీసీలను దోచుకోవడానికి బీసీలను అన్ని రకాలుగా బానిసలుగా చేసుకోవడానికి దోపిడీ మతోన్మాదులు హిందూ అనే పదాన్ని సృష్టించారని హిందూ హిందూ అంటూ వాడు చక్రం తిప్పుతూ మన మీద పెత్తనం చేస్తున్న విషయాన్ని బీసీలు గ్రహించి... మతోన్మాదుల చెర నుంచి బీసీలు బయటకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, ఏఐవైఎఫ్ నాయకులు పరికె భరత్ ఉన్నారు

# క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామికి పూజా కార్యక్రమం





హుజూర్నగర్ మండలం అక్టోబర్ 21 నిజం చెపుతాం న్యూస్ రూరల్

హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో శ్రీ ఆదివారహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రమునందు ఈరోజు మంచాల శ్రీధర్ కవిత దంపతులు స్వామి వారికి పూజా కార్యక్రమం నిర్వహించినారు కార్యక్రమంలో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకములు 108 తమలపాకులు ఆకు పూజ గంధం సింధూరము పానకం వడపప్పు పండ్లు నారికేళం పులిహోర వడమాల ప్రసాద నివేదికలతో పూలదండ అలంకరణ సాహిత పూజా కార్యక్రమంలో ఈరోజు ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరిగినది కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు ముడం బై హరీష్ కుమార్ ఆచార్యులు పి శ్రీనివాసచార్యులు కొత్త ప్రవీణ్ కుమార్ సురభి సైదులు గుర్రం వెంకన్న తోకల సైదులు గువ్వల వీరబాబు బాల మణికంఠ గువ్వల నరేష్ ముడుంబై లక్ష్మి అనసూయమ్మ పుష్ప నాగమణి లక్ష్మి కళ్యాణి పావని స్వప్న ఐశ్వర్య మరియు ఆలయ సిబ్బంది కిరణ్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి రమేష్ ఉపేందర్ తదితర సిబ్బంది ప్రజలు అయ్యప్ప స్వామి భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అక్కడ మీరు ఇక్కడ మేము





**- దేశ సరిహద్దులో సైనికుడు రాష్ట్ర భద్రతలో పోలీస్ ఇద్దరిదీ ఒకే త్యాగ పథం!**

**- 1959 అక్టోబర్ 21 సైనికులపట్ల సమానంగా పోలీసుల వీరతను స్మరించుకున్న దినం"**

**- "ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని వుండే ఒకే ఒక్క వ్యక్తి పోలీస్**

**- "ప్రజల రక్షణలో అహర్నిశలు త్యాగం పోలీస్ అమరవీరుల దినం సందర్భంగా ఘన నివాళి"**

**- పోలీస్ అమరవీరులను స్మరిస్తూ జ్యోతి ప్రజ్వలనం, శ్రద్ధాంజలి"**

**- పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి**

**- జిల్లా ఎస్పీ జానకి షర్మిల**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 21 (నిజం చెపుతాం) మంగళవారం పోలీస్ అమరవీరుల దినం సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల వారోత్సవాల కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, అమరవీరులకు ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశ సరిహద్దు భద్రతలో సైనికుడు ఎంత కీలకమో, రాష్ట్ర భద్రతలో పోలీసు కూడా అంతే కీలకమని అన్నారు.పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజా అవసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ,పోలీస్ వ్యవస్థ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అక్టోబర్ 21 యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో కొంత మంది పోలీసు లు అమరులయ్యారు.విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్నదే అమరవీరుల దినం.వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాల సంక్షేమాన్ని మరియు వారికి ఆర్థిక పరమైన ప్రయోజనాలను సర్వస్వం లభింపచేయడం, ఆయా కుటుంబాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమర వీరులకు మనం అందించే నిజమైన నివాళి.ఈ సందర్భంగా త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైన%శీ%త త్వరగా పరిష్కరిస్తాము అని తెలిపారు.అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. అనంతరం పోలీసు వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ అమరవీరులకు రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఒక్కొక్కరిగా వచ్చి అందరూ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.ఈ సంవత్సరం అమరులైన వారి పేర్లను రోల్ ఆఫ్ హానర్ ను అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి చదివారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా జి.జానకి షర్మిల తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐ లు, ఆర్.ఎస్ఐ లు, డీపీఓ సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



**%-% జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్**




అక్టోబర్ 21( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)

ఈరోజు పోలీస్ అమరవీరుల దినం సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల వారోత్సవాల కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, అమరవీరులకు ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశ సరిహద్దు భద్రతలో సైనికుడు ఎంత కీలకమో,రాష్ట్ర భద్రతలో పోలీసు కూడా అంతే కీలకమని అన్నారు.పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజా అవసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ, పోలీస్ వ్యవస్థ అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అక్టోబర్ 21 యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో కొంత మంది పోలీసులు అమరులయ్యారు.విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం.దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్నదే అమరవీరుల దినం.వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాల సంక్షేమాన్ని వారికి ఆర్థిక పరమైన ప్రయోజనాలను సర్వస్వం లభింపచేయడం, ఆయా కుటుంబాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమర వీరులకు మనం అందించే నిజమైన నివాళి.పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది, ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదుఈ సందర్భంగా త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాద్యమైన%శీ%త త్వరగా పరిష్కరిస్తాము అని తెలిపారు.అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. అనంతరం పోలీసు వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ అమరవీరులకు రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఒక్కొక్కరిగా వచ్చి అందరూ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.ఈ సంవత్సరం అమరులైన వారి పేర్లను/ రోల్ ఆఫ్ హానర్ ను అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డిఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐ లు, ఆర్.ఎస్ఐ లు, డీపీఓ సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన మల్టీ జోన్1- ఐజీ శ్రీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి



**- జిల్లా పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేసిన ఐజీ శ్రీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి**

అక్టోబర్ 21 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)మల్టీ జోన్%-×% ఐజీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ఈరోజు నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ని,కలిసి జిల్లాలోని శాంతిభద్రతల పరిస్థితులు, నేర నియంత్రణ చర్యలు, పోలీస్ సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఐజీ జిల్లా పోలీస్ అధికారులతో సమావేశమై, అడిషనల్ ఎస్పీలకు ఏ ఎస్పీ లకు,ఇన్స్పెక్టర్లకు వివిధ అంశాలపై దిశానిర్దేశాలు జారీ చేశారు. జిల్లాలో శాంతిభద్రతలు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని, ప్రజల భద్రత కోసం పోలీసులు అహర్నిశలు కృషి చేస్తుండడం అభినందనీయమని పేర్కొన్నారు.



# అన్నం పరబ్రహ్మ స్వరూపం





**– బిఆర్ఎస్ నాయకులు మీసాల లింగయ్య**

పెన్ పహాడ్, అక్టోబర్ 21 నిజం చెప్తాం న్యూస్ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని బిఆర్ఎస్ అన్నారం బ్రిడ్జి గ్రామ శాఖ అధ్యక్షుడు మీసాల లింగయ్య అన్నారు. మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలోని అయ్యప్ప స్వాములకు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల లింగయ్య పుట్టినరోజు సందర్భంగా మంగళవారం స్థానిక సీతారాముల వారి దేవాలయంలో మీసాల లింగయ్య కళమ్మ దంపతులు ఘనంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం గొప్ప దానాలలో ఒకటిగా పరిగణించబడుతుంది అని, మరియు అయ్యప్ప భక్తులకు ఈ సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు జెల్ల సాయి, రామినేని ఆనంద్ మరియు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ వాసవి లెజెండ్ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ కార్యక్రమం

హుజూర్ నగర్ అక్టోబర్ 21 నిజం చెపుతాం న్యూస్ వాసవివాసవి దీపావళి పండుగ శుభాకాంక్షలు కోదాడ లో శనగల రాధాకృష్ణ అనాధ వికలాంగుల ఆశ్రమంలో దీపావళి పండుగ సందర్భంగా%తీ%వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ లెజెండ్ హుజూర్నగర్ వారి ఆధ్వర్యంలో వనితా క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు దాతృత్వంతో అనాధ పిల్లలకి బట్టల పంపిణీ 4000/ సుమారు 50 కేజీ బియ్యము పండ్లు ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమంలో ఐపిసి పబ్బా గీత గారు పబ్బా వెంకటేశ్వర్లు గారు కరాలపాటి పాపారావు పోలిశెట్టి వెంకటేశ్వర్లు జెడ్ సి ఉప్పల రామ్ నరేష్ సెక్రటరీ



వీరవెల్లి కొండలు పోలిశెట్టి ఝాన్సీ రాణి నిత్యశ్రీ శృతి నరసింహారావు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

## పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవ మిన్న

**- మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి**

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 21 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో మూడు రోజుల నుంచి గ్రామపంచాయతీ వాటర్ రాకపోవటం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతుంటే వారు ఫోన్ పంచాయతీ కార్యదర్శి చేయగా వస్తే వస్తే అని మూడు రోజులనుండి చెబుతున్నాడు కానీ నీళ్లు రావడం లేదు మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి ఫోన్ చేయరా మనసు చెల్లించి వాళ్ళ నాన్నగారి పేరుతో సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నారు అన్నా



మా బజార్ కి వాటర్ రావడం లేదు మూడు రోజులు అవుతుంది పండగ సందర్భంగా ఆడవారి ఇళ్లల్లో వాటర్ రాక ఇబ్బంది పడుతుంటే చూసి వెంటనే తన సొంత ఖర్చులతో వాటర్ ట్యాంకు ట్రాక్టర్ కొని వేసవికాలంలో వాటర్ సప్లై చేసినాడు అదే ట్రాక్టర్ తోటి ఈరోజు 14వ ఒకటో వార్డు ప్రజలు ఇబ్బంది పడుతుంటే వారు మాజీ సర్పంచ్ శిరీష కొండారెడ్డి గారికి ఫోన్ చేయగానే డ్రైవర్ ని ఇచ్చి ట్రాక్టర్ ట్యాంకర్ నింపి వాళ్లకి నీళ్ళు పోయడం జరిగినది దీనిని గమనించిన గ్రామ ప్రజలు అన్న నిజమైన నాయకుడు నువ్వే పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవ ముఖ్య అని ప్రజలు కొనియాడారు

## కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక

గరిడేపల్లి అక్టోబర్ 21 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో మంగళవారం రోజు కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మండవ సైదులు, ప్రధాన కార్యదర్శిగా బొల్లెపల్లి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా గుండు శంబయ్య ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడి హక్కులు సాధిస్తామని గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియా, పెన్షన్స్, బైకులు, సేఫ్టీమోకులు ఇవ్వాలని తమ శక్తి వంచన లేకుండా గీత కార్మికుల సంక్షేమం కోసం పాటుపడతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. మమ్మల్ని ఎన్నుకొనుటకు సహకరించిన కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటీకి మండల కమిటీకి అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల సైదయ్య, జెర్రిపోతుల కృష్ణ మండల ఉపాధ్యక్షులు యమగాని వెంకన్న, మండల సహాయ కార్యదర్శి నర్సింగ్ వెంకన్న,




మండల కమిటీ సభ్యులు బత్తిని యుగంధర్, బండి తిరుపయ్య, చామకూరి సైదులు, కారింగుల మోహన్, వెంకన్న, బత్తిని నాగేశ్వరావు, దొంతగాని లక్ష్మయ్య, పెండెం ధనమూర్తి, పోతుల పుల్లయ్య, కొండ నరసయ్య, పోలంపల్లి హుస్సేన్, చామకూరి జానయ్య, బత్తిని సైదులు, పోలపల్లి సైదులు, రాచకొండ రామ నరసయ్య, పోలంపల్లి మల్లయ్య, బత్తిని రాములు, నేలపట్ల బిక్షం, అనంతుల నారాయణ, పోలంపల్లి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వేపల సింగారం గ్రామంలో శివాభిషేకం ఘనంగా నిర్వహించడం జరిగినది

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 20 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో దీపావళి పండుగ సందర్భంగా శివ స్వాములు అయ్యప్ప స్వాములు జానపాటి పెద్ద వీరబాబు ఇంటి వద్ద మినీ రుద్రాభిషేకం వలే శివలింగానికి అభిషేకం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని జానపాటి పెద్ద వీరబాబు వార ధర్మపత్ని ప్రమీల దంపతులు మరియు జానపాటి వీరభద్రయ్య నవ్య దంపతులు వారు బక్కమంతులగూడెం. కృష్ణ గురుస్వామి మరియు దండాల వీరారెడ్డి గురుస్వామి సోమవరపు వెంకట బ్రహ్మచారి గురుస్వామి సీనియర్ స్వాములు చక్కర రాంబాబు రెడ్డి స్వామి జానపాటి అచ్చయ్య స్వామి సారెడ్డి సీతారాం రెడ్డి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో శివలింగానికి విబుదాభిషేకం బిల్వపత్రార్చన బస్మాభిషేకం పసుపు కుంకుమభిషేకం పంచామృతములు గంగాభిషేకం ఘనంగా నిర్వహించడం జరిగినది వేపల సింగార



గ్రామములో ఏ రోజు నిర్వహించని శివ పూజా కార్యక్రమం ఈరోజు జనాపాటి పెద్ద వీరబాబు ప్రమేల దంపతులు నిర్వహించి మేము నిర్వహించే ఈ కార్యక్రమంలో శివమాల ధరించిన స్వాములు అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని ఇంత ఘనంగా నిర్వహించడం నా పూర్వజన్మ సుకృత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో పగిళ్ల రామ్మూర్తి గురుస్వామి కారంగుల వీరయ్య గురుస్వామి మూలగంటి సుధాకర్ రెడ్డి స్వామి చడపంగు వెంకటేశ్వర స్వామి సోమవరపు చంద్రశేఖర స్వామి మణికంఠ స్వాములు కన్న స్వాములు మరియు అయ్యప్ప భక్తులు శివ స్వాములు మరియు శ్రీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ కదిరి వెంకటరెడ్డి మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**- సీఐ చరమంద రాజు**

హుజూర్ నగర్ అక్టోబర్ 21 నిజం చెపుతాం న్యూస్ పోలీసుల అమరత్వం నుంచి స్ఫూర్తిని, ప్రేరణ పొందాలి...కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిపోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు అన్నారు. హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని శాంతి స్తూపం వద్ద మంగళవారం సాయంత్రం పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీసుల ధైర్యసాహసాలను స్మరించుకుంటూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు నివాళి అర్పించే రోజు పోలీస్ అమరవీరుల దినోత్సవమని అన్నారు. తమ కళ్ళ ముందు ఒక పోలీస్ కానిస్టేబుల్ కొన ఊపిరితో కొట్టు మిట్టాడుతుంటే చేష్టలుడిగి నిలబడి చూస్తున్న ఈ సమాజం రేపటి తరానికి ఏమి సందేశమిస్తుందని ప్రజలు కలిసి కట్టుగా ధైర్యంగా ఇటువంటి ఘటనలను ఎదుర్కోవాలని శాంతి భద్రతలు కేవలం పోలీస్ శాఖకు మాత్రమే సంబంధించిన విషయం కాదని సమాజంలో అందరి బాధ్యతని అన్నారుఅనంతరం






హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూనేటి యువత పోలీసుల అమరత్వం నుంచి స్ఫూర్తిని, ప్రేరణ పొందాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది వీరోచిత త్యాగాలకు కర్తవ్య నిరతికి ప్రతీకగా పోలీస్ వీరులకు వందనాలు తెలపడానికి జరుపుకునే గౌరవ దినమే అమరవీరుల దినోత్సవం అన్నారు.ఈ రోజు సందర్భంగా శాంతి స్థూపం వద్ద పావురాలు ఎగరవేసి కొవ్వొత్తులు వెలిగించి విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, బండి మోహన్ బాబు స్థానిక పోలీస్ సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున రావు జక్కుల మల్లయ్య కోడి ఉపేందర గల్లా వెంకటి కొల్లపూడి యోహానవివిధ పార్టీల రాజకీయ నాయకులు విద్యావంతులు మేధావులు తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ బగాయత్ లో వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో ఘనంగా అమావాస్య పూజలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 21 నిజం చెపుతాం ఉప్పల్ హెచ యం డీ ఏ లేఅవుట్ భగయత్ లో స్వయంభుగా వెలసి భక్తుల కోరికలను నెరవేర్చి ప్రతిరోజు ధూప దీప నైవేద్యాలు అందుకుంటున్న కాలభైరవ స్వామి ఆలయం నందు మంగళవారం అమావాస్య పూజలను ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించారు స్వామి వారికి ఉదయం 7.గం పంచామృత అభిషేకం మహా హారతి హోమము అన్నదానం తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు ముఖ్యంగా అమావాస్య హోమాలు సుమారు 30 జంటలు పాల్గొన్నారు అమావాస్య సందర్భంగా భక్తులు కూష్మా%శీ%డ దీపారాధన, కాకర,నారికేల, కంద, దీపారాధన చేసి భైరవ అనుగ్రహం తో పాటు ఆలయ అర్చకులు కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు దీవెనలు తీసుకొని ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు శ్రీ స్వయంబు కాలభైరవ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఇన్చార్జ్ పూజల ప్రభాకర్ షామీర్పేట రాకేష్ రెడ్డి షామీర్పేట వినోద్ రెడ్డి కంచ మీది శివయ్య కమ్మ లక్ష్మణ్ పొట్లూరి ఉపేందర్ బొమ్మల సుధాకర్ యం రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ రెడ్డి గారి సంజీవరెడ్డి ఏలూరి నరసింహరెడ్డి స్వామి వారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికులకు స్వీట్ బాక్స్ పంపిణీ చేసిన టిఆర్ఎస్ నాయకులు దేవేందర్ కుమార్

**- ముఖ్యఅతిథి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**- కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 21 నిజం చెపుతాం దీపావళి పండుగ సందర్భంగా హెచ్ బీ కాలనీ ఫేజ్-1 లో బీఆర్ఎస్ నాయకులు దేవేందర్ కుమార్ పారిశుద్ధ్య కార్మికుల కోసం ఏర్పాటు చేసిన స్వీట్ బాక్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు స్వీట్ బాక్స్ పంపిణీ చేయడం మంచి కార్యక్రమం



అంటూ దేవేందర్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫేజ్-1 అధ్యక్షులు శివరాం ప్రసాద్ ప్రతాప్ రెడ్డి, ప్రసాద్ చక్రవర్తి పూస రమేష్ మరియు పరిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## ఇంద్రనగర్ బస్తీ దవాఖానను సందర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ జారిపోతున్న ప్రభుదాస్





**-ఎక్స్పైరీ అయిన టాబ్లెట్స్ బాక్సును గుర్తించిన ఎమ్మెల్యే బండారి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 21 నిజం చెబుతాం బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ బస్తీ దవాఖానను సందర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి బస్తీ దవాఖానను సందర్శించిన ఎమ్మెల్యే వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు గత ఆరు నెలలుగా డాక్టర్ల వేతనాలు రావడం లేదని తెలిపారు. అనంతరం ఫార్మసీని తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఎక్స్పైరీ టాబ్లెట్స్ గుర్తించడంతో పాటు ఒక బాక్స్ లో వేరొక టాబ్లెట్ ఉండడం గుర్తించారు కాంగ్రెస్ పాలనలో బస్తి దావకానల పరిస్థితి అధ్వానంగా మారిందని విమర్శించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్, సిబ్బంది స్థానిక నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, ఉల్లెం బాలరాజు సాయి కుమార నవీన్ గౌడ్ కుమార్ పూస రమేష్ శేఖర్ గౌడ్ దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ వేం నరేందర్ రెడ్డి లకు దీపావళి శుభాకాంక్షలు మందముల పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 21 నిజం చెపుతాం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు "మహేష్ కుమార్ గౌడ్" కు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు" వేం నరేందర్ రెడ్డి " కి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి దీపావళి పండుగ సందర్భంగా మహేశ్ గౌడ్ ను వారి స్వగృహం లో కలిసి శుభాకాంక్షలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి వజ్రేష్ యాదవ్ నర్స రెడ్డి బూపతి రెడ్డి

# అమరుల త్యాగాలు వెల కట్టలేనివి







**- సంస్మరణ దినోత్సవంలో రాచకొండ సిపి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 21 నిజం చెబుతాంపోలీసు అరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ అంబర్ పేట కార్ హెడ్ క్వార్టర్ లో డీసీపీలతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారుశాంతి భద్రతల పరిరక్షణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని అన్నారు విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ, అమరులైన పోలీసులను స్మరించుకోవడం వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తీవ్ర వాదుల చేతులలో అమరవీరులైన 16 పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులను సత్కరించి, వారి యొక్క మంచి, చెడులను తెలుసుకొని మేము ఉన్నామని బరోసా ఇచ్చినారు.

**రక్తదాన శిబిరం ఏర్పాటు...**

అంబర్పేట్ కార్ హెడ్ క్వార్టర్ లో అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ నుండి వందలాది పోలీస్ అధికారులు పాల్గొని రక్తదానం చేశారుఈ సందర్భంగా కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాలు మరువలేనివని వారి జ్ఞాపకార్థంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు ఈ క్రమంలో మల్కాజిగిరి డిసిపి పద్మజా ఐపీఎస్ ఎల్బీనగర్ డీసీపీ అనురాధ ఐపిఎస్ డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు డీసీపీ అడ్మిన్ ఇందిరా డీసీపీ విమెన్ సేఫ్టీ ఉషా రాణి డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి డీసీపీ ట్రాఫిక్ -1 శ్రీనివాస్ డీసీపీ ట్రాఫిక్ -2 శ్రీనివాసులు సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి, రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్ డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్ అడిషనల్ డీసీపీలు ఏసిపి లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 సర్వేలో భాగస్వాములు కావాలి.కలెక్టర్ సిక్తా పట్నాయక్.



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21( నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రాన్ని రానున్న రోజులలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 అంశాలతో డాక్యుమెంటును రూపొందిస్తున్నదని, ఈ సర్వేలో ఉద్యోగులు, అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు పాల్గొనేలా సిటిజన్ సర్వే చేపట్టారని అన్నారు. అక్టోబర్ 10 న ప్రారంభమైన ఈ సర్వేలో ఇప్పటికే ప్రజలు, ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సర్వేలో ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14వ తేదీన సర్క్యులర్ జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ఈనెల 25 వ తేదీ వరకు కొనసాగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్ ను, క్యూఆర్ కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించాలని, ఈ సర్వే గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# నర్సింగ్ రావు పల్లి గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం అక్టోబర్ 21 నిజాంసాగర్ మండల కేంద్రంలో నర్సింగ్ రావు పల్లి గ్రామ విలేజ్ లో ఆదివారం రాత్రి పేకాట ఆడుతున్నారని సమాచారం తెలుసుకున్న స్థావరంపై నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ పోలీస్ సిబ్బందితో దాడి చేయగా ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి నుండి మూడు మొబైల్స్ ఫోన్లను నగదు 11320 రూపాయలు వారి నుండి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది ఎస్సై శివకుమార్




# విధినిర్వహణలో పోలీసులు త్యాగం స్ఫూర్తిదాయకం





**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**
**- అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం.**
**- పేటలో అమరవీరులకు ఘన నివాళి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 ( నిజం చెపుతాం)విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లాగ్ డే) దినం ను మంగళవారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు. పోలీసు పరేడ్ గ్రౌండ్లో నీ అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డాక్టర్ వినీత్ అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య పోలీస్ అధికారులు నంగానివాళులర్పించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ పట్నా యక్ మాట్లాడుతూశాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులచే పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం 24గ7 పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సంద ర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. ఏక్కడ ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే స్పందించి కంట్రోల్ చేయడం జరుగుతుందని చెప్పారు. శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండని తెలిపారు. అమరులైన పోలీసులకు, వారి కుటుంబాల కు ఎలాంటి అవసరాలు ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పూర్తి సహకారం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.అనంతరంఎస్పీ వినీత్ మాట్లాడుతూ పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు ఈరోజు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభ ద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారని ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపు కునే పండుగల్ని కూడా త్యజిం చి, ప్రజల కోసం శాంతి భద్రత ల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి ప్రజల కోసం సంఘ విద్రోహశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించ దం మనందరి బాధ్యత అని తెలిపారు.ఈ సంవత్సరంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు, సంఘ విద్రోహక శక్తుల్లో 191 మంది పోలీసులు అమరు లయ్యారనీ తెలిపారు.నారాయణపేట జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో కానిస్టేబుల్ రాజారెడ్డి 2005 సంవత్సరంలో వీర మరణం పొందారనీ అన్నారు. వారి కుటుంబ సభ్యులకు పోలీసు అధికారులు అండగా ఉంటారని తెలిపారు. పోలీస్ ల త్యాగాని రతిని నిరంతరం మనం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని ఎస్పీ పేర్కొన్నారు.అనంతరం జిల్లా పోలీసులు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి సావర్కర్ చౌరస్తా మీదుగా సత్యనారాయణ చౌరస్తా నుండి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ వారికి నివాళులర్పిస్తూ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీ రియాజ్, డీఎస్పీ ఎన్ లింగయ్య, పరేడ్ కమాండర్ ఆర్ ఐ నరసింహా, సిఐలు శివశంకర్, రామ్ లాల్,రాజేందర్ రెడ్డి, సైదులు, ఎస్.ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్, ఎస్ ఎం నవీద్, బాలరాజు, భాగ్యలక్ష్మి రెడ్డి, రమేష్, సునిత, అశోక్ బాబు, ఆర్ ఎస్సై లు శివశంకర్ శిరీష, మద్దయ్య శ్వేత, ఆర్మ్డు రిజర్వు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీ లో ఎంబీఏ,ఎంసీఏ ఎంసీఏ కోర్సులలో తక్షణ ప్రవేశాలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21 (నిజం చెపుతాం):-తెలంగాణవిశ్వవిద్యాలయంలో 2025 - 26 విద్యా సంవత్సరానికి ఎంబీఏ ఎంసీఏ కోర్సులలో ప్రవేశం కోసం టీ జి ఐ సి ఈ టి- 2025–26 అర్హత సాధించిన,అర్హత లేని అభ్యర్థులకు తక్షణ ప్రవేశాల ఎంపిక ప్రక్రియ పూర్తయింది.ఈ ఎంపిక ప్రక్రియలో ఎంసీఏలో రెండు ఎంబీఏలో ఒక సీటు భర్తీ చేయడం జరిగిందని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డా వాసం చంద్రశేఖర్ తెలిపారు.ఈ తక్షణ ప్రవేశాల ఎంపిక ప్రక్రియలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ప్రవీణ్. మామిడాల ఎంసీఏ విభాగాధిపతి డా నీలిమ,డా.అతి సుల్తాన్ గౌరీ,ఎంబీఏ విభాగం నుండి డాక్టర్.రాజేశ్వరి జూనియర్ అసిస్టెంట్ డాక్టర్.రవీందర్ నాయకులు పాల్గొన్నారు.





# లింగంపల్లి బస్తి దవఖానను సందర్శించిన మాజీ మంత్రి.

-మారబోయిన రవి యాదవ్.

శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ): - శేరిలింగంపల్లి నియోజకవర్గం లింగంపల్లి లోని బస్తి దవాఖానను సందర్శించిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బస్తీ దవఖానాలపై నిర్లక్ష్యం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. మందులు, టెస్టులు అందుబాటులో లేవని సిబ్బందికి జీతాలు కూడా సరిగ్గా అందడం లేదని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సౌలభ్యం కోసం బస్తీ దవకానను అందుబాటులోకి తెచ్చింది. గతంలో 110 రకాల మందులు, 134 రకాల టెస్టులు ఉచితంగా చేసేవారని , అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండేళ్లలో ఈ వ్యవస్థ నుస్తే పట్టిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి 10 డివిజన్లోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, (నిజం చెపుతాం):-సంస్మరణ దినోత్సవంలో ఐ.జీ, కలెక్టర్,సీ.పీ.విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళు లు.నిజామాబాద్ జిల్లా లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహరహం శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని మల్టీ జోన్ ఐ.జీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి,కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి,పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు.విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ,అమరులైన పోలీసులను స్మరించుకోవడం,వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు.పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్టీ జోన్ ఐ.జీ,కలెక్టర్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి పోలీసు అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు.రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,విరామం లేకుండా అనునిత్యం,ప్రతి క్షణం పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో నిమగ్నం అయి ఉంటారని అన్నారు. ఈ క్రమంలో ఎదురయ్యే అనేక సవాళ్లను తమ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా ఎదుర్కొంటారని ఐ.జీ అన్నారు. ఈ నేపథ్యంలోనే




ఇటీవలే నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అసాంఘిక శక్తుల చేతిలో ప్రమోద్ కుమార్ అనే పోలీసు వీర మరణం పొందారని ఆవేదన వ్యక్తం చేశారు.అమన దేశంలో,ముఖ్యంగా రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఎంతో పటిష్టంగా ఉందన్నారు.ప్రస్తుత సమాజంలో మారుతున్న నేర స్వరూపానికి అనుగుణంగా పోలీసులు సైతం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అతి తక్కువ వ్యవధిలో ఎంతో చాకచక్యంగా సైబర్ నేరాలను ఛేదిస్తూ,నేరస్తుల ఆటకట్టిస్తున్నారని అన్నారు. పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ,ఈ ఏడాది దేశవ్యాప్తంగా 191 మంది పోలీసులు అమరులయ్యారని అన్నారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో 1986 నుండి ఇప్పటివరకు 18 మంది పోలీసులు అసాంఘిక శక్తులతో పోరాడుతూ అసువులు బాశారని ఆవేదన వ్యక్తం చేశారు.శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా తమ కర్తవ్య నిర్వహణలో ఎల్లవేళలా పోలీసులు ముందంజలో నిలుస్తున్నారని అన్నారు.అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లవేళలా చేదోడువాదోడుగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా జిల్లాలో విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబీకులకు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ( అడ్మిన్ )బస్వారెడ్డి,అదనపు డి.సి.పి (ఎ.ఆర్ ) రామ్ చందర్ రావ్, నిజామాబాద్,ఆర్మూర్,బోధన్,సిసిఎస్,ట్రాఫిక్, సి.టి.సి ఏసీపీలు,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్,సిఐలు,ఎస్.ఐలు,పోలీసు సిబ్బంది , అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# “హై-లైఫ్” ఎగ్జిబిషన్ యొక్క ఫ్యాషన్ షోకేస్-తేదీ ప్రకటన




సోమాజిగూడ, అక్టోబర్ 21(నిజం చెప్తాం): హైలైఫ్ ఎగ్జిబిషన్ అతిపెద్ద ఫ్యాషన్ %ర% లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ బ్రాండ్ "హైలైఫ్ ఎగ్జిబిషన్" తన హైలైఫ్ ఎగ్జిబిషన్-అక్టోబర్ స్పెషల్ ఫ్యాషన్ ఎడిషన్‌ను అక్టోబర్ 25, 26, 27 తేదీలలో హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలోని నోవోటెల్‌లోని హెచ్ఐసిసి లో ప్రదర్శించడానికి సిద్ధంగా ఉంది, హై-లైఫ్ ఎగ్జిబిషన్, అత్యంత ప్రసిద్ధ, అత్యంత ప్రియమైన %ర% పండుగ, జీవనశైలి %ర% వివాహ షాపింగ్ కోసం అతిపెద్ద ఎగ్జిబిషన్ బ్రాండ్లలో ఒకటి, అక్టోబర్ 25, 26, 27 తేదీల్లో హైదరాబాద్‌లోని నోవోటెల్, హైటెక్ సిటీలోని హెచ్ఐసిసిలో అక్టోబర్ స్పెషల్ ఫ్యాషన్ ఎడిషన్‌ను ప్రదర్శిస్తుంది. క్రియేటివ్ ఫ్యాషన్ వేర్, పండుగ దుస్తులు, జీవనశైలి దుస్తులు, బ్రైడల్ దుస్తులు, డిజైనర్ దుస్తులు, ఉపకరణాలు, ఆభరణాలు మరియు మరిన్నింటిని ప్రదర్శిస్తుంది. హైలైఫ్ ఎగ్జిబిషన్ దేశంలోనే అతిపెద్ద ఫ్యాషన్ %ర% లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్, దీనికి కారణం దాని అగ్ర ఫ్యాషన్ లేబుల్‌లు, అగ్ర డిజైనర్లు మరియు కళాత్మక సేకరణ, ఇది దుకాణదారులు తప్పక సందర్శించాల్సిన ప్రదర్శనగా మారుతుంది. "హైలైఫ్ ఎగ్జిబిషన్" లో ఫ్యాషన్ %ర% లైఫ్ స్టైల్ వేర్, ఫెస్టివ్ వేర్, వెడ్డింగ్ వేర్, ఫ్యాషన్ వేర్, డిజైనర్ వేర్, జ్యువెలరీ, యాక్సెసరీస్ మొదలైన వాటి అద్భుతమైన సేకరణ ఉంటుంది. హైలైఫ్ ఎగ్జిబిషన్ ఎక్స్‌క్లూజివ్ ఫ్యాషన్స్, లేటెస్ట్ ట్రెండ్స్, డిజైనర్ స్పెషల్స్, వెడ్డింగ్ స్పెషల్, స్టైల్, డెకర్, లగ్జరీ విత్ ఫ్యాషన్, జ్యువెలరీ, యాక్సెసరీస్ %ర% మరిన్నింటిపై దృష్టి పెడుతుంది. ఈ కార్యక్రమంలో నటి వర్ష, నటి సిరిపావ, ఫ్యాషన్ ప్రియులు, తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లిలో ఏఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేర్లింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ఏఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రేవంత్ ముదిరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మెగా హెల్త్ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు. లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి స్థానికుల నుండి మంచి స్పందన లభించింది. వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణులు, వైద్య సిబ్బంది పాల్గొని ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు, మందుల పంపిణీ చేపట్టారు. స్థానిక ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేకంగా షుగర్, బీపీ, కంటి, దంత, కిడ్నీ, స్త్రీ రోగాల వైద్యుల ద్వారా పరీక్షలు చేపట్టగా, వందలాది మంది లబ్ధిపొందారు. వృద్ధులు, మహిళలు, యువత అధికంగా హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. రోగుల ఆరోగ్య సమస్యలను గుర్తించి అవసరమైన మందులు, వైద్య సూచనలు అందించారు. రేవంత్ ముదిరాజ్ జన్మదినానుకా శుభాకాంక్షలు తెలియజేయడానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, జర్నలిస్టులు, సామాజిక సేవకులు, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు క్యాంప్‌కు హాజరయ్యారు. రేవంత్ ముదిరాజ్ సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని వారు ప్రశంసించారు. ప్రజల కోసం ఆరోగ్య శిబిరాలు, విద్యా సహాయాలు, పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాల్లో ఆయన ముందుండి సేవచేస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ ముదిరాజ్ మాట్లాడుతూ, సమాజ సేవే తనకు ప్రాధాన్యమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. ఆరోగ్యం ప్రతి కుటుంబానికి అవసరమని, ప్రతి ఒక్కరు ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ వహించాలని సూచించారు. క్యాంప్ విజయవంతం చేయడంలో ఏఆర్ ఫౌండేషన్ సభ్యులు, యువత, వైద్య సిబ్బంది చేసిన కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. స్థానికులు రేవంత్ ముదిరాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఇలా ప్రజలతో కలిసి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ ఆరోగ్య శిబిరం ప్రజల మనసుల్లో సానుకూల స్పందనను రేకెత్తించింది. ఆరోగ్య సేవల ద్వారా రేవంత్ ముదిరాజ్ జన్మదిన వేడుక సామాజిక సేవా కార్యక్రమంగా మలచుకోవడం విశేషంగా నిలిచింది అని పలువురు వ్యక్తులు అభిప్రాయపడ్డారు.

# రాష్ట్ర మంత్రిని కలిసిన టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్



శేరిలింగంపల్లి,అక్టోబర్ 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నిర్వహించే దీపావళి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి %డ% మత్స్య శాఖ,క్రీడలు %డ% యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులు డా॥వాకిటి శ్రీహరి ముదిరాజ్ ని, వారి అధికారిక నివాసంలో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేయడానికి చొరవ చూపి తీర్మానం ప్రవేశపెట్టి, ఆమోదించేలా ప్రక్రియ చేపట్టినందుకు గాను, మరియు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ ఈ సందర్భంగా బీసీలకు ఇచ్చిన మాట మేరకు 42% రిజర్వేషన్ ఇచ్చి బలహీన వర్గాల అభ్యున్నతికి, వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి, వారి సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, వారిని గుర్తించి రాజకీయంతో పాటు అన్ని రంగాలలో ముందుకు రావాలని కృషి చేస్తుందని తెలిపారు. భేటీలో యువజన నాయకులు ములింటి లక్ష్మీనారాయణ, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి భూమిని కాపాడాలంటు

**-తాహసిల్దార్ వినయ్ సాగర్ కు గ్రామస్తుల వినతి**





ఆద్దుల అక్టోబర్ 21(నిజం చెపుతాం)మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో వందల యేండ్ల నుండి 215 సర్వే నెంబర్ లోని 6 ఎకరాల18 గుంటల భూమి ఆంజనేయ స్వామి దేవాలయానికి ఉండగా ధరణిలో ఉన్న లొసుగులను ఉపయోగించుకొని శ్రీనివాస శర్మ అక్రమంగా తన పేర చేయించుకొని అమ్మడానికి ప్రయత్నిస్తున్నందున ఆహోభూమిని కాపాడాలని బ్రాహ్మణపల్లి గ్రామస్తులు మంగళవారం తాసిల్దార్ వినయ్ సాగర్ కు వినతిపత్రం అందజేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన తాహసిల్దార్ వినయ్ సాగర్ సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు వివరించారు. అనంతరం ఆ భూమిని ఎవరు కొనొద్దంటూ ఆ భూమిలో సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో మియాపూర్ బిజెపి నాయకులు..



శేరిలింగంపల్లి,అక్టోబర్ 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మాగంటి గోపినాథ్ ఆకస్మిక మరణం తో ఖాళీ అయిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ కు ఉప ఎన్నికలు దరిమిలా వచ్చి పడ్డాయి. బి ఆర్ ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థి గా స్వర్గీయ మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీత, కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి గా నామినేషన్ లు సమర్పించినారు. ఇక ఆఖరిగా సస్పెన్స్ కి తెరదీస్తూ బిజెపి జూబ్లీహిల్స్ అసెంబ్లీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి పేరు అనూహ్యంగా తెర మీదకు వచ్చిన విషయం విదితమే నామినేషన్ ఆఖరి రోజు అయిన మంగళ వారం రోజు లంకల దీపక్ రెడ్డి నామినేషన్ ఉదయం నుండి నగరం లోని వివిధ ప్రాంతాల అభిమానం తో వచ్చిన బిజెపి పార్టీ నేతలు శ్రేణుల కోలాహలం గా ఊరేగింపు గా నామినేషన్ రిటర్నింగ్ అధికారులకి దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, గుండె గణేష్ ముదిరాజ్, పొర్సంది నాగులు, జై శ్రీను, కొంచం శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్**
**- గొట్టిపాముల బాబురావు.**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: అక్టోబర్ 21(నిజం చెపుతాం)వరంగల్ జిల్లాలోని కరీమాబాద్ ఉర్సు దర్గా వద్ద గల ఆటోస్టాండ్ దగ్గర ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే గారి విగ్రహాన్ని ధ్వ%శీ%సం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని గొట్టిపాముల బాబురావు,పోతన ప్రమోద్ కుమార్,మాటూరి అశోక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గొప్ప వ్యక్తుల విగ్రహాలను ధ్వ%శీ%సం చేసిన వారి పైన పిడి యాక్ట్ నమోదు చేయాలని మంగళ వారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు, వెంటనే మరో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ అధికారులను పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు మళ్ళీ పున రావృతం కాకుండా కుండా చూడాలని పోలీస్ అధికారులు కఠినమైన చర్యలు చేపట్టాలన్నారు. లేని పక్షంలో బీసీలతో కలిసి పెద్ద ఎత్తున ఛలో కరీమాబాద్ ప్రోగ్రాం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్త బాలరాజ్,దేవరకొండ నరసింహ చారి,పిట్టల బాలరాజ్,ఎ.ఐ.బి.సి రాష్ట్ర నాయకులు ఎండి.ఇమ్రాన్,శ్రీరామ్, బాలరాజు,రాచమల రమేష్,శ్యామల గోపి, సంజీవ తదితర బీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా డి ఎస్ ఆర్ కే ప్రసాద్ జన్మదిన వేడుకలు..






శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ప్రముఖ సంఘ సేవకులు, ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ జన్మదిన వేడుకలు మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్ ఆర్ ఎస్టేట్స్ లోని కమ్యూనిటీ హాల్ లో ఆదివారం రాత్రి పి ఎ సి చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తొలత గా ఎస్ ఆర్ ఎస్టేట్స్ నుండి అభిమానులు, ప్రసాద్ ఫౌండేషన్ టీం సభ్యులు టాకీ టౌన్ మీదు గా మియాపూర్ బొల్లారం చౌరస్తా మీదుగా భారీ కాన్వాయ్ ఏర్పాటు తో ర్యాలీగా ఎస్ ఆర్ ఎస్టేట్స్ ఏర్పాటు చేసిన వేదిక వద్దకు చేరుకున్నారు. అభిమానులు భాణసంచాలు పేల్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పి ఎ సి చైర్మన్ అరికెపూడి గాంధీ , సీనియర్ నాయకులు ముచ్చా సత్యనారాయణ, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ల ప్రసాద్ చే కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంధారి మోహన్ ముదిరాజ్, ఎం గంగాధరరావు, మహేందర్ ముదిరాజ్ ,మాధవరం గోపాలరావు, బాలు చౌదరి, రాంప్రభు, హనుమయ్య చౌదరి, నాగరాజు, రాజేంద్ర ప్రసాద్ , సీనియర్ మహిళా నాయకురాలు చంద్రిక , సుప్రజ, ఉమాదేవి, భాప, మూర్తి, సుబ్బారావు, రవి, రాంబాబు,పరమేశ్వర రావు, సురేందర్, ఎం ఆర్ కే చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, అబ్బూరి పెద్దబాబు, సుదులగుంట్ల శ్రీకాంత్, రాజేష్, పవన్, కమలాకర్ రెడ్డి, తులసి, చిన్న, వంశీ, రాము, మహేష్, పవన్, పవన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చైతన్య, బాలు, సుదులగుంట్ల ప్రసాద్, రవి, సింహాచలం, అభిజిత్, తదితరులు పాల్గొని డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ను శాలువాలతో సత్కరించి , పూల బొకే లు, మొక్కలు అందించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

**- జిల్లా పౌరసంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్.**
**- ఈనెల 25 తో ముగియనున్న సర్వే**



మహబూబాబాద్,అక్టోబర్, 21, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని జిల్లా పౌరసంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వరకే తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు .తెలంగాణ.గోవ్.ఇన్ /తెలంగాణారైసింగ్ అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాల్సిందిగా అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# సియం సహాయ నిధి... పేద ప్రజలకు కొండంత అండ

**- మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్...**



మద్దుల అక్టోబర్ 21( నిజం చెపు తాం):సీఎం సహాయ నిధి పేద ప్రజలకు ఆపద సమయంలో కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స చేయించుకోవడానికి కొండంత అండగా ఉంటుందని మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్ అన్నారు.మండల పరిధిలోని పెద్దమాదల గ్రామానికి చెందిన దుబ్బకు మల్లయ్య కు సీఎం సహాయ నిధి నుండి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,పిసిసి కార్యదర్శి సూదిని రాంరెడ్డి, అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్ సూదిని పద్మా రెడ్డిల సహకారంతో మంజూరైన56,000/ వేల రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి కట్ల యాదయ్య గౌడ్ సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్, కల్లు ముత్యపు రెడ్డి,కామోజీ అంతయ్య,ఎరుకల పాండు గౌడ్,కాట్ల జంగయ్య గౌడ్,యువ నాయకులు మెట్టు మహేష్ గౌడ్,మారపల్లి శివ గౌడ్, కోనపురం కృష్ణయ్య,సాయి తేజ, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.


# నేతాజీ విగ్రహం మానుకోట యువత నేతాజీ బాటలో నడవాలి



మహబూబాబాద్, అక్టోబర్ 21,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) శంతన్ రామరాజు,జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి...82వ రాష్ట్రీయ ఆజాద్ హింద్ ఫౌజ్ దివస్ వేడుకలను మంగళవారం రోజున నేతాజీ సేవా సమితి అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి వివేక్ ఆధ్వర్యంలో మానుకోటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శ్రీ శంతన్ రామరాజు హాజరై ఆజాద్ హింద్ ఫౌజ్ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "1943 అక్టోబర్ 21న నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశానికి స్వాతంత్ర్యం ప్రకటించి ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సింగపూర్‌లో జెండా ఆవిష్కరణ చేశారు. ఆయన ఏర్పాటు చేసిన ప్రభుత్వాన్ని జర్మనీ, జపాన్ సహా దాదాపు పది దేశాలు అధికారికంగా గుర్తించాయి. ఇది భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో గర్వించదగిన ఘట్టం.నేతాజీ బ్రిటీష్ వారిని ఎదుర్కొని స్వాతంత్ర్యం సాధించాలంటే యుద్ధమే మార్గమని నమ్మిన వ్యక్తి. ఆయన రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ, జపాన్ వంటి దేశాలతో మైత్రి కుదుర్చుకొని భారత స్వాతంత్ర్యానికి నిస్వార్థంగా కృషి చేశారు.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. అయితే, నేటి యువతలో కొంతమంది మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారు. నేతాజీ గారు కన్న కలలను నిజం చేయాలంటే యువత ఆయన త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధి కోసం కృషి చేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు.నేతాజీ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ %-%"నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు ఆజాద్ హింద్ ప్రభుత్వపు మొట్టమొదటి ప్రధాని మరియు రక్షణ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ రోజు ఆ చారిత్రాత్మక ఘట్టానికి 82 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నాము" అని తెలిపారు.నేతాజీ గారికి భారతరత్న పురస్కారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ఉపాధ్యక్షులు కాశెట్టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనగిరి లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కన్వీనర్ సామ శ్రీనివాస్, చిట్టి మల్ల రఘు, ఆకారపు విశ్వనాథం, సుందర్ రెడ్డి, అరుణ్ కుమార్, వెంకటస్వామి, నరేష్, వెంకన్న, మాస్టర్ ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి పైప్ లైన్ లీకేజీ పనులు త్వరగా పూర్తి చేయాలి..

**- మాజీ కౌన్సిలర్ ఉగ్గం తిరుమల్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబరు 21 (నిజం చెపుతాం)వల్లభ్ నగర్ 33 వ వార్డులో గత నెల రోజులు గా బుగ్గ స్వామి ఇంటి లైన్ మంచినీటి సమస్య ఉన్నదని వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ ఉగ్గ%శీ% తిరుమల్ కు తెలియజేయగా వెంటనే ఇన్చార్జి కమిషనర్ ఇన్నూస్ గారికి తెలియజేయగా మున్సిపల్ సిబ్బందిని పంపిస్తే వారి వెంట ఉండి లీకేజీని గుర్తించి వెంటనే పనులను చేయించడం జరిగింది.

## తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 21 (నిజం చెపుతాం)తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున డబ్ల్యు డబ్ల్యు డాట్. తెలంగాణ. గవర్నమెంట్ డాట్ ఇన్ తెలంగాణ రైజింగ్.అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడు ఒక ప్రకటనలో తెలియ చేశారు.

## బస్తీ దవాఖానను సందర్శించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 21 (నిజం చెపుతాం) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రెహమత్ నగర్ డివిజన్ ప్రతిభ నగర్ లోని బస్తీ దవాఖానను మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి సందర్శించి, బస్తీ దవాఖానలో బస్తీవాసులకు అందుతున్న సౌకర్యాలను బస్తివాసులతో మాట్లాడి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, చిన్న చిన్న వ్యాధులకు పేదలందరికీ ఉచిత వైద్యం అందించే దిశగా కేసీఆర్ ఆలోచించి బస్తీ దవాఖానలను ఏర్పాటు చేసి, కావలసిన వైద్య పరీక్షలు, మందులు ఉచితంగా అందచేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో బస్తీ దవాఖానాలకు సుస్తీ అయిందన్నారు. సరైన మందులు పంపిణీ చేయడం లేదని, అందులో పని చేసే వైద్యులకు, నర్సులను సుమారు 3 నుండి 6 నెలల వేతనాలు అందించలేదన్నారు.

## శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంనకు 50000 రూపాయలు విరాళం





నిజం చెపుతాం న్యూస్:బిక్కవోలు ప్రతినిధి అక్టోబర్:21తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చేరువువీధి లో పునర్నిర్మాణంలో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంనకు బలభద్రపురం గ్రామ వాస్తవ్యులు కొవ్వూరి వీరరాఘవరెడ్డి శ్రీమతి సరోజని దంపతులు స్వామివారికి 50 వేల రూపాయలు విరాళంగా కమిటివారికి అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి)మాట్లాడుతూ ఆలయ నిర్మాణం దాతలు మరియు భక్తులు సహకారంతో అతి సుందరంగా రూపుదిద్దుకుంటుంది అని అతి తొందరలోనే గ్రామ పెద్దలు, ప్రజలు,భక్తులు,నాయకులు అందరి సహకారంతో దేవాలయప్రతిష్ట కార్యక్రమం జరిపిస్తామని ఆయన తెలియజేసారు.

## కాకినాడ నగరపాలక సంస్థ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

కాకినాడ, అక్టోబర్ 21 (నిజం ప్రతినిధి): కాకినడ నగర పాలక సంస్థ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులను కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. మంగళవారం కాకినాడ నగరం సినిమా రోడ్‌లో నిర్మాణ దశలో ఉన్న కాకినాడ నగరపాలక సంస్థ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. అధికారంతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, సూపరిండెంట్ ఇంజనీర్ పి.వెంకటరావు భవన నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. చారిత్రాత్మకమైన పాత భవనంలో ప్రస్తుతం కౌన్సిల్ సమావేశాలు మాత్రమే నిర్వహించడం జరిగిందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. నూతన కార్యాలయ భవనం త్వరితగతిన పూర్తయ్యేలా, ఇందుకు అవసరమైన నిధుల విడుదల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, డీసీపీ కృష్ణారావు, ఎంహెచ్ఓ డా. పృధ్వీచరణ్, ఏఈలు, డీఈలు తదితర అధికారులు పాల్గొన్నారు.



# అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం







**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 21 (నిజం చెపుతాం)**

మంగళవారం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఎస్పీ పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ అమరవీరుల దినోత్సవ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ గౌరవ వందనం స్వీకరించి అమరుల పోలీసు కుటుంబ సభ్యులు మరియు అధికారులు సిబ్బందితో కలిసి అమరవీరుల అమరవీరుల స్థూపానికి పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఎస్పీ అమరుల కుటుంబ సభ్యులను పేరుపేరునా పరామర్శించి శాలువాతో సన్మానించి చిరుకానుకలు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన స్మృతి పరేడ్ కు పరేడ్ కమాండర్ గా రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వ్యవహరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....సమాజంలో శాంతి స్థాపన కోసం అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని , అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని తెలిపారు1959 అక్టోబర్ 21వ తేదీన సిఆర్పిఎఫ్ ఎస్సై, కరమ్ సింగ్ నాయకత్వం లోని భారత జవాన్లు ఈశాన్య లడక్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో చైనా సైనిక దళాలు జరిపిన ఆకస్మిక దాడిలో 10 మంది భారత జవాన్లు వీరమరణం పొందారని, వీరి ప్రాణ త్యాగాలకు ప్రతీకగా ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీని పోలీస్ ఫ్లాగ్ డే గా జరుపుకుంటున్నట్లు తెలిపారు.అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్ల లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆన్లైన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు విధులు, సాంకేతిక వినియోగం, ప్రజారక్షణ లో పోలీసుల సేవలు , ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ మొదలైన విషయాలను స్కూల్ పిల్లలకు తెలియజేయడం జరుగుతుంది. విద్యార్థులకు ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు, షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ, రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలి వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అసాంఘిక శక్తులతో పోరాడుతూ కార్యనిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బందికి పేరు పేరునా నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ తామరగి మనకు, మన సమాజానికి శాంతిని స్థిరత్వాన్ని అభివృద్ధిని అందించిన మన సోదరులకు మరో గుర్తు చేసుకుంటూ వారికీ జోహారులు . అనంతరం అమర పోలీసు కుటుంబ సభ్యులతో జిల్లా పోలీసు కార్యాలయంలో వారి సమస్యలు, సంక్షేమం గురించి ఎస్పీ ప్రత్యేకంగా చర్చించి వారికి అండగా ఉంటామని, వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు , డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏ ఓ, సునందన, వనపర్తి సీఐ, కృష్ణయ్య,, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూర్ సీఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, మరియు పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లాలోని ఎస్సైలు,పోలీసు సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీగా ఎంపికైన సబిరెడ్డి సుదీప్ రెడ్డిని సన్మానించిన జిల్లా ఎస్పీ



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 21 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లాకు గర్వకారణంగా నిలిచిన గ్రూప్-1 విజేత సబిరెడ్డి సుదీప్ రెడ్డి ఇటీవల వెలువడిన ఫలితాల్లో డీఎస్పీ (డిప్యూటీ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్) హోదాకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సుదీప్ రెడ్డి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్.ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, భవిష్యత్తు సేవల కోసం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు సేవ ప్రజల నమ్మకాన్ని గెలుచుకునే సదవకాశం. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా, క్రమశిక్షణతో, సేవాభావంతో ప్రజలకు సేవ చేయడం ద్వారానే నిజమైన గౌరవం లభిస్తుంది. పోలీసు అధికారిగా మీరు రాబోయే కాలంలో ప్రజలలో విశ్వాసాన్ని నెలకొల్పి, శాఖకు గౌరవం తీసుకురావాలని కోరుకుంటున్నాను. అలాగే యువత కష్టపడి సాధించిన విజయాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.మనం చేసే ప్రతి నిర్ణయం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేస్తుంది కాబట్టి, బాధ్యతతో పని చేయాలి.మీ విజయాలు మరిన్ని యువతకు ప్రేరణగా నిలవాలని భవిష్యత్తు సేవల కోసం శుభాకాంక్షలు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ ఉమామహేశ్వరరావు, పోలీసు సిబ్బంది, మరియు సబిరెడ్డి సుదీప్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల ఇన్చార్జిలకు పకడ్బందీగా శిక్షణ ఇవ్వాలి

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్**






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 21 (నిజం చెపుతాం)మంగళవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ తన ఛాంబర్ లో పీపీసీల ఏర్పాటు, పీపీసీల ఇన్చార్జిలకు శిక్షణకు సంబంధించి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ 2025-26 సీజన్ కు సంబంధించి ఏర్పాటు చేయబోయే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లకు ధాన్యం కొనుగోళ్లపై పకడ్బందీగా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. మండల స్థాయిలో మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓ ల ఆధ్వర్యంలో పీపీసీ ల ఇన్చార్జి లకు ఎఫ్ ఎ క్యూ ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని గుర్తించడం, తేమ శాతాన్ని నిర్ధారించడం, సన్న దొడ్డు రకాలను గుర్తించడం వంటి అంశాలపై సరైన అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా అదనపు కలెక్టర్ పంట వచ్చే సమయానికి అనుకూలంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా గత సీజన్లో ఏర్పాటుచేసిన సన్న దొడ్డు ధాన్యం కేంద్రాల వివరాలను పరిశీలించి ఈసారి ఏర్పాటు చేయబోయే కేంద్రాలపై పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, డి సి ఓ రాణి, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాక్ వుడ్ స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి..





**- టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ అయిత**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 21 (నిజం చెపుతాం)బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని కోరుతూ ఈనెల 18వ తేదీన చేపట్టిన రాష్ట్రవ్యాప్త బందులో భాగంగా, వనపర్తి పట్టణంలో నీ పాఠశాలలను బంధు చేయడానికి వెళ్ళిన బీసీ నాయకుల మీద కేసులు పెట్టినటువంటి రాక్ వుడ్ స్కూల్ యాజమాన్యం తీరును టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు, విజయ్ అయిత తీవ్రంగా ఖండించారు.అదేవిధంగా ఆ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని బందుకు మద్దతు ఇవ్వకుండా స్కూల్లో రూములో వేసి యాజమాన్యం బంధించడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు.రాకుడ్ స్కూల్ యాజమాన్యం బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పనిచేస్తుందని ఆరోపించారు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, బీసీ బిల్లుకు మద్దతు తీస్తుంటే, ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను, ఆందోళనలో పాల్గొనకుండా తమ చెప్పు చేతుల్లో ఉంచుకొని రూములో బంధించారని, ఉపాధ్యాయులను యాజమాన్యం భయభ్రాంతులకు గురి చేస్తున్న దని వాపోయారు...పాఠశాల ప్రిన్సిపల్ గా వ్యవహరిస్తున్న అనిత బందుకు మద్దతు ఇవ్వమని అడగడానికి వెళ్లిన ఎస్సీ మరియు బీసీ నాయకులను కులం పేరుతో దూషించిందని పేర్కొన్నారు. కులం పేరుతో దూషించిన రాక్ వుడ్ స్కూల్ ప్రిన్సిపల్ పై వెంటనే కేసు నమోదు చేయాలని ,పోలీసు వారిని డిమాండ్ చేశారు.అదేవిధంగా నాయకులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.కార్పొరేట్ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయుల పట్ల అనుచివేత ధోరణి ప్రదర్శించడానికి తీవ్రంగా ఆక్షేపించారు, బీసీ రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఎవరు నిలబడ్డా ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలియజేశారు...మంగళవారం సాయంకాలం నాలుగు గంటలకి వనపర్తి పట్టణ కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో రాక్ వుడ్ స్కూల్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ వనపర్తి జిల్లా నాయకులు జి మహేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఆదిగారు మరియు ముదిరాజ్ సంఘం నాయకులు శివ, వాల్మీకి సంఘం నేత కురుమయ్య గారు, కెవిపిఎస్ నాయకులు నాగరాజు,, మరియు బీసీ సంఘాల నేతలు రవి, వై నాగరాజు, నరేష్ గార్లు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు





**- అదనపు కమిషనర్ సుధాకర్**

కాకినాడ, అక్టోబర్ 21(నిజం ప్రతినిధి):నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కెటి సుధాకర్ హెచ్చరించారు. మంగళవారం ఉదయం ఆయన కాకినాడ నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. జన్మభూమి పార్క్, రామకృష్ణారావుపేట, బ్యాంక్‌పేట, మహాలక్ష్మీనగర్, జె రామారావుపేట, అన్నమ్మ ఘాటి ప్రాంతాల్లో శానిటేషన్ కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. సినిమా రోడ్‌లోని పెట్రోల్ బంక్ వద్ద హాప్పర్ టిప్పర్ వాహనాలు గ్యాస్ నింపుకునేందుకు వేచి ఉన్నట్లు గమనించిన ఆయన విధుల్లో నిర్లక్ష్యం వహించిన డ్రైవర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అన్నమ్మఘాటి సెంటర్‌లో గల అన్న క్యాంటీన్ను సందర్శించి, అల్పాహార నాణ్యతపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. క్యాంటీన్ రిజిస్టర్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అదే విధంగా 23వ డివిజన్ పరిధిలో త్రాగునీటి కొళాయి ద్వారా అందిస్తున్న నీటి నాణ్యతను స్వయంగా పరిశీలించి, తగిన సాంద్రత ఉన్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శానిటేషన్ అధికారులకు పలు సూచనలు చేస్తూ నగర శుభ్రతలో ఎటువంటి నిర్లక్ష్యం సహించం. ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి,అని అదనపు కమిషనర్ సుధాకర్ స్పష్టం చేశారు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవం




కాకినాడ, అక్టోబర్ 21 (నిజం ప్రతినిధి): విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అన్నారు.పోలీసు అమరవీరుల దినోత్సవం పురస్కరించి మంగళవారం ఉదయం కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ఎస్పీ జి.బిందుమాధవ్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు లతో కలిసి అమరవీరుల స్థూపం వద్ద పూలమాలికలు ఉంచి పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు వందనం స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న భారత్–చైనా సరిహద్దుల్లోని అక్సాయ్ చిన్ వద్ద గస్తీ కాస్తూ, సియాచిన్ ప్రాంతాన్ని ఆక్రమించేందుకు మెరుపు దాడులకు దిగిన చైనా సైనికులను డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలోని 10 మంది పంజాబ్ సీఆర్పీఎఫ్ బృందం సాహసోపేతంగా నిలురించి వీరోచిత పోరాటంలో అమరులయ్యారన్నారు. స్ఫూర్తిదాయకమైన వారి సేవలను, త్యాగనిరతిని, దేశభక్తిని సంస్మరిస్తూ ఏటా అక్టోబర్ 21 తేదీని పోలీసుల అమరవీరుల సంస్మరణ దినంగా నిర్వహించడం జరుగుతోందన్నారు.చివరిగా పోలీస్ అమర వీరులను స్మరిస్తూ పోలీసు కార్యాలయం నుండి భానుగుడి కూడలి వరకూ నిర్వహించిన ర్యాలీని కలెక్టర్, ఎస్పీ, ప్రజాప్రతినిధులు జెండా ఊపి ప్రారంభించారు.

# ఆర్థిక వనరుల సమీకరణపై కార్పొరేషన్ దృష్టి



**- ప్రత్యేక అధికారి, కలెక్టర్ షాన్ మోహన్**

కాకినాడ, అక్టోబర్ 21 (నిజం ప్రతినిధి): కాకినాడ నగర పాలక సంస్థ ఆర్థిక వనరులు సమీకరణపై ప్రత్యేక దృష్టి సారించామని నగరపాలక ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి పేర్కొన్నారు. కాకినాడ నగరంలో ఖాళీ స్థలాల పన్నులు, ప్రకటనల హోర్డింగులు ఏర్పాటు చేసుకుని పన్నులు వసూలు చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. నగరంలో ఉన్న తొమ్మిది పార్కుల నిర్వహణను బయటి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి వారు ఆదాయం సమకూర్చుకోవడంతో పాటు కార్పొరేషన్కు తగిన ఆదాయం వచ్చే విధంగా ఈ విధానాన్ని తీసుకొస్తున్నామని కలెక్టర్ చెప్పారు. మంగళవారం కాకినాడలోని శారదాంబ గుడి వద్ద ఉన్న నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో ఇంటి పన్నులు, హోర్డింగ్స్ వంటి వాటిపై ఆదాయాన్ని సమీక్షిస్తామని చెప్పారు. అలాగే నగరపాలక సంస్థలో ఖాళీగా ఉన్న స్థలాలలో చెత్త పేరుకుపోయిందని అక్కడ అనేక అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని వాటిని శుభ్రం చేయని ఆ స్థలాల యజమానులకు నోటీసులు ఇస్తామన్నారు. వారు స్పందించని పక్షంలో ప్రభుత్వ భూమిగా రికార్డులో నమోదు చేస్తామని చెప్పారు. కాకినాడ నగరంలో తొమ్మిది పార్కులు నిర్వహణ నిమిత్తం సంస్థకు లేదా వ్యక్తులకు దత్తత ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని దీనికి ఎవరైనా ముందుకు వస్తే తనకు తెలియజేయాలన్నారు. నవంబర్ 25వ తేదీ నుంచి లోగా స్పందించాలని లేని పక్షంలో తామే స్వయంగా క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఖాళీ స్థలాలను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, సహాయ కమిషనర్ కే శ్రీనివాసరావు, కార్పొరేషన్ ఎస్ఇ పి వెంకట్రావు, మున్సిపల్ ఆరోగ్యాధికారి దళే పృద్వి చరణ్, డిసిపి ఎం కృష్ణారావు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# కాకినాడ ప్రెస్ క్లబ్ సేవలు భేష్ -ఎమ్మెల్యే కొండబాబు



కాకినాడ, అక్టోబర్ 21 (నిజం ప్రతినిధి): గడచిన నాలుగేళ్లుగా ఎటువంటి రాజకీయ పార్టీలకు, ఇతర ప్రజా ప్రతినిధులకు కొమ్ముకాయకుండా నిస్వార్థంగా కాకినాడ ప్రెస్ క్లబ్ నిర్వహిస్తున్న సేవలు అమోఘమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) భేష్ అంటూ కితాబునిచ్చారు. గత నాలుగేళ్లుగా కాకినాడ ప్రెస్ క్లబ్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని ఇటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా తమ కార్యకలాపాలను కొనసాగిస్తుందని తన అనుచరుల ద్వారా తెలుసుకున్నానని కొండబాబు చెప్పారు. సోమవారం ఎమ్మెల్యే వనమాడిని కాకినాడ ప్రెస్ క్లబ్ కార్యవర్గం, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలను తన స్వగృహంలో తెలిపారు. ఇన్నాళ్లు తాను జర్నలిస్టులను తమ సొంత సోదరుల మాదిరిగా చూసానని నేటికీ కూడా అదే విధానం కొనసాగుతుందని చెప్పారు. ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని క్లబ్ కార్యవర్గ సభ్యులతో చెప్పారు. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా దీపావళి బాణాసంచాను అందజేస్తానని చెప్పారు. ఈ బాణాసంచా కాకినాడ ప్రెస్ క్లబ్ వారికి అందించే ఏర్పాట్లను కాకినాడ సిటీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బచ్చు శేఖర్, టీడీపీ సీనియర్ నాయకుడు అమన్ జైన్ కలిసి అందిస్తారని కొండబాబు చెప్పారు. కాకినాడ ప్రెస్ క్లబ్ సంక్రాంతి, ఉగాది, క్రిస్మస్, రంజాన్ వంటి వేడుకలను నిర్వహించి జర్నలిస్టులలో మత సామరస్యాన్ని పెంపొందించడం పట్ల వనమాడి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడికి కాకినాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పీఏ రామారావు, కోశాధికారి కే శ్రీనివాసరావులతో పాటు కార్యవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# పోలీసుల సేవలు మరువలేనిది -కలెక్టర్ షాన్ మోహన్




కాకినాడ, అక్టోబర్ 21(నిజం ప్రతినిధి): విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులు చిరస్మరణీయులని వారి సేవలు మరువలేవమని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంగళ వారం కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎస్పీ జి బిందుమాధవ్ తదితర ప్రజా ప్రతినిధులతో కలిసి అమరవీరుల స్థూపానికి ఘన నివాళులు అర్పించారు. తొలుత ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ భారత్–చైనా సరిహద్దుల్లోని అక్సాయ్ చిన్ వద్ద 1959 అక్టోబర్ 21న పంజాబ్ డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలోని సీఆర్పీఎఫ్ బృందం గస్తీ కాస్తోంది. అదే సమయంలో సియాచిన్ ఆక్రమణకు ప్రయత్నిస్తూ చైనా దాడులకు దిగిందన్నారు. వీరిని ఎదుర్కొంటూ చేసిన పోరాటంలో 10 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది అమరులయ్యారు. వారి సేవలను స్మరిస్తూ అప్పటి నుంచి ఏటా అక్టోబర్ 21న పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమరులైన పోలీసు కుటుంబాలకు అండగా ఉంటుందని అన్నారు. ప్రతి కుటుంబంలో ఏ సమస్య వచ్చినా పోలీసులు గుర్తుకువస్తారని, వారిని గౌరవించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అందించాలని సూచించారు. అనంతరం అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా సంవత్సరం దేశ వ్యాప్తంగా 191, రాష్ట్రంలో 5గురు పోలీసులు ఈ సంవత్సరం అమరులైనారని తెలిపారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ ఎస్ లావణ్య కుమారి, ఎస్బి డీఎస్పీ కెవివి సత్యనారాయణ, పెద్దాపురం డీఎస్పీ డి శ్రీహరి రాజు, పలువురు సిఐలు, ఎస్సైలు, అమరవీరుల కుటుంబాలకు చెందిన సభ్యులు, కానిస్టేబుళ్లు, తదితరులు నివాళులు అర్పించారు. జిల్లాలో అమరులైన 14మంది పోలీసు కుటుంబాలకు ఒక్కొక్కరికి 10వేల రూపాయల నగదు, పండ్లు జిల్లా కలెక్టర్, ఎస్పీ అందించారు. అనంతరం అమర వీరులను స్మరిస్తూ పోలీసు కార్యాలయం నుండి భానుగుడి కూడలి వరకూ జరిగిన ర్యాలీని కలెక్టర్, ఎస్పీ, ప్రజాప్రతినిధులు జెండా ఊపి ప్రారంభించారు.

# పోలీసుల త్యాగాలను మరువలేము

**- రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరోదేశ సేవకోసం పోలీసులు చేస్తున్న సేవను మరువలేని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.మచిలీపట్నం లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో మంగళవారం పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ సమాజ రక్షణకోసం పోలీసులు నిరంతరం శ్రమిస్తుంటారని కొనియాడారు.పగలు,రాత్రి అన్న తేడా లేకుండా ఎప్పుడు చూసినా విధినిర్వహణలోనే కనిపిస్తుంటారని అన్నారు.దేశ సమగ్రతలో వీరి పాత్ర ప్రాముఖ్యమైనది అని ప్రశంసించారు.ప్రపంచాన్ని గడగడ లాడించిన కొవిడ్ సమ యంలో పోలీసులు ఏ విధంగా కష్టపడ్డారో దేశ ప్రజలకు తెలిసిన విషయమే అని గుర్తు చేశారు.తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి,ప్రజల ప్రాణాలకోసం విధులు నిర్వహించారని ప్రశంసించారు.దేశ వ్యాప్తంగా సంవత్సరకాలంలో 151 మంది పోలీసులు విధినిర్వహణలో అమరులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.వీరిలో ముగ్గురు మన రాష్ట్రానికి చెందిన వారు ఉన్నారని చెప్పారు.పోలీసుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదిశగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.పోలీసుల సంక్షేమం కోసం తన వంతుగా లక్ష రూపాయలు విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డి. కె.బాలాజీ,జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు,ఆర్టీసి రాష్ట్ర అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు,టిడిపి నాయకులు, మహమ్మద్ ఇలియాస్ పాషా,కుంచె నాని,లంకె నారాయణ,పలువురు కూటమి నేతలు,పోలీస్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.తొలుత పోలీసుల గౌరవ వందనాన్ని మంత్రి కొల్లు రవీంద్ర స్వీకరించారు.అనంతరం పోలీసుల అమరవీరుల సంస్మరణ స్థూపం వద్ద నివాళులు అర్పించారు.

# బాబు విజనరీ కాదు.. 'విష'నరీ

**- వీధికో బెల్టు షాపు విజనరీనా?**
**- తలసరి ఆదాయం పడిపోతున్నా చంద్రబాబుకు పట్టదా.**
**- ప్రజల దృష్టి మరల్చేందుకే జగన్ పై ఆరోపణలు.**



కాకినాడ అక్టోబర్ 22 (నిజం ప్రతినిధి):మాజీ ముఖ్యమంత్రి జగన్ పై అవకాశం దొరికినప్పుడల్లా సిఎం చంద్రబాబు విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి.. మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు తీరును ఎండగడుతూ పత్రికా ప్రకటన విడుదల చేసారు.. దీపావళీ పర్వదినం సందర్భంగా విజయవాడలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన చంద్రబాబు 2019 – 2024 మధ్య రాష్ట్రాన్ని రాక్షసుడు పట్టి పీడించాడని వ్యాఖ్యానించాడాన్ని నాగమణి తప్పుబట్టారు.. ఎన్నికల్లో ఏనాడు పొత్తు లేకుండా పోటీ చేసిన ధాఖాలు లేని చంద్రబాబు కూడా సింగిల్ గా విజయం సాధించిన జగన్ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేసారు.. ప్రతీ ఇంట్లో ఒక ఎంట్రప్రెన్యూర్ ఉండాలన్న చంద్రబాబు ప్రతీ గ్రామంలో నకిలీ మద్యం తయారు చేసే కుటీర పరిశ్రలను ఏర్పాటు చేసారని మండిపడ్డారు.. ఇదీ బాబు గారి విజనరీ అంటూ దుయ్యబట్టారు.. వీధికో బెల్టు షాపు ఏర్పాటు చేసి రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతున్నా చంద్రబాబు విజనరీ ఏమైందని ప్రశ్నించారు.. గతంలో జన్మభూమి కమిటీల పేరుతో పేద ప్రజలను దొచుకుతిన్న నేపథ్యంతోనే ఆ నాడు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పిన విషయం గ్రహించాలన్నారు.. రాష్ట్రంలో నాసిరకం నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై చర్యలు తీసుకోకుండా ఆ వ్యవహారం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు జగన్ పై నోరు పారేసుకోవడం పారిపాటిగా మారిందన్నారు.. ఎన్నికల్లో ఓటమి పాలైతే రాక్షసులుగా అభివర్ణిస్తున్న చంద్రబాబు 2004, 2009, 2019 ఎన్నికల్లో ఓటమి పాలయినప్పుడు ప్రజలు ఆయన్ను ఏమని సంభోదించాలో కూడా ఆయనే చెప్పాలని పేర్కొన్నారు.. వైఎస్ జగన్ పరిపాలనలో గణనీయంగా పెరిగిన తలసరి ఆదాయం ఇప్పుడు చంద్రబాబు పాలన అమాతం పడిపోయందని.. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కిన ఏడాదిన్నర ప్రజలు గగ్గోలు పెడుతున్నారని తెలిపారు.. రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని ప్రగల్భాలు పలుకుతున్న చంద్రబాబు కుప్పలు కుప్పలుగా అప్పులు తెస్తూ ప్రజల నెత్తిన భారం వేస్తున్నారని మండిపడ్డారు జమ్మలమడక నాగమణి.

# శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంనకు 50000 రూపాయలు విరాళం




నిజం చెపుతాం న్యూస్:బిక్కవోలు ప్రతినిధిఅక్టోబర్:21తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చేరువువీధి లో పునర్నిర్మాణంలో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంనకు బలభద్రపురం గ్రామ వాస్తవ్యులు కొవ్వూరి వీరరాఘవరెడ్డి శ్రీమతి సరోజని దంపతులు స్వామివారికి 50 వేల రూపాయలు విరాళంగా కమిటివారికి అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ ఛైర్మెన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి)మాట్లాడుతూ ఆలయ నిర్మాణం దాతలు మరియు భక్తులు సహకారంతో అతి సుందరంగా రూపుదిద్దుకుంటుంది అని అతి తొందరలోనే గ్రామ పెద్దలు, ప్రజలు,భక్తులు,నాయకులు అందరి సహకారంతో దేవాలయప్రతిష్ట కార్యక్రమం జరిపిస్తామని ఆయన తెలియజేసారు.